
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు   తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 235 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 7 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 235 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 7 july 2024 PAGES : 8 PRICE : 5/-

## సమస్యల పరిష్కారం కోసం

# రెండు కమిటీలు



- అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ వేయాలని నిర్ణయం
- సమస్యల పరిష్కారం కోసం కీలక నిర్ణయం!
- 1.45 గంటల పాటు సాగిన ముఖ్యమంత్రుల సమావేశం
- హైదరాబాద్ లోని స్థిరాస్తులు ఇవ్వడానికి తెలంగాణ నో.. ఢిల్లీలోని ఏపీ భవన్ తరహా నిర్మాణానికి స్థలం ఇస్తామన్న రేవంత్!
- హైదరాబాద్‌లో భూమి కోసం అర్జీ పెట్టుకోవాలని ఏపీకి సూచించిన తెలంగాణ
- ఐదు గ్రామాలను ఇవ్వాలని కోరిన తెలంగాణ... ఏపీ సానుకూల స్పందన?
- విద్యుత్ బకాయిలపై ఇరు రాష్ట్రాల చర్చ

హైదరాబాద్

తెలంగాణ, హైదరాబాద్‌లోని కొన్ని భవనాలను తమకు ఇవ్వాలన్న ఆంధ్రప్రదేశ్ విజ్ఞప్తిని తెలంగాణ తోసిపుచ్చినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లోని స్థిరాస్తులను ఏపీకి ఇచ్చేది లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారని అంటున్నారు. అవసరమైతే ఢిల్లీలోని ఏపీ భవన్ తరహాలో హైదరాబాద్‌లో భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తామని చెప్పారు. భూమి కోసం ఏపీ అర్జీ పెట్టుకోవాలని సూచించినట్లుగా తెలుస్తోంది. ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇరు రాష్ట్రాలకు చెందిన మంత్రులతో ఒక కమిటీని, అధికారులతో మరో కమిటీని వేయాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వకంగా చర్చ సాగింది. ఇరు రాష్ట్రాల - మిగతా3లో



## మరోసారి చంద్రబాబును

# హెచ్చరిస్తున్నా

- మునుపెన్నడూ లేని చెడు సంప్రదాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాంది పలికారు
- వెంటనే ఆపకపోతే భవిష్యత్తులో అదే వాళ్లకూ టీడీపీకి తిప్పికొడుతుంది వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- "వైఎస్సార్‌సీపీకి ఓటేశారని 20 ఏళ్ల పిల్లాడిని దారుణంగా కొట్టారు
- చంద్రబాబు రాష్ట్రంలో భయాకన వాతావరణం సృష్టిస్తున్నారు

వైఎస్సార్

రాష్ట్రంలో మునుపెన్నడూ లేని చెడు సంప్రదాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాంది పలికారని, వెంటనే ఆపకపోతే భవిష్యత్తులో అదే వాళ్లకూ టీడీపీకి తిప్పికొడుతుందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి హెచ్చరించారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్తను శనివారం పరామర్శించిన జగన్.. ఆస్పత్రి బయట - మిగతా3లో



## సినిమాలు చేయడం మానొద్దు

- పవన్ కళ్యాణ్‌కు హరిరామ జోగయ్య లేఖ
- పవన్‌కు శుభాకాంక్షలు తెలిపిన హరిరామ జోగయ్య
- కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారని ఆశాభావం
- సగం రోజులు సినిమాలకు కేటాయించాలని సూచన

విజయవాడ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య మరో లేఖ రాశారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించి, డిప్యూటీ సీఎంగా బాధ్యతలను చేపట్టిన సందర్భంగా పవన్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మీ హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాలను సమపాళ్లలో పరుగులు పెట్టిస్తారని - మిగతా3లో

## వైసీపీ ఎమ్మెల్యేలు...

# ఫిరాయింపులా?

- ఉండేవాళ్లు ఉంటారు.. వెళ్లేవాళ్లు వెళ్తారు.
- నైతికత ఉన్న వాళ్లు నాతోనే ఉంటారు
- పార్టీ నేతలు ఇప్పటి వరకూ పార్టీ మారుతారని ఎలాంటి సంకేతాలు రాలేదు
- ఫలానా పార్టీతో చర్చలు జరుపుతున్నారని ఇంకా చెప్పుకోవడం లేదు.
- హఠాత్తుగా జగన్ పార్టీ నుంచి ఫిరాయింపుల గురించి చెప్పడం.. పోయేవాళ్లను బుజ్జగించడం.. ఆపే ప్రయత్నం చేయడం లాంటివి చేయనని చెప్పడం ఆశ్చర్యకరమే



విజయవాడ

పార్టీ నుంచి వెళ్లేవాళ్లు వెళ్తారు.. ఉండేవాళ్లు ఉంటారు. నైతికత ఉన్న వాళ్లు నాతోనే ఉంటారు " అని వైసీపీ అధినేత జగన్ తనతో సమావేశం అయిన నేతలతో వ్యాఖ్యానించినట్లుగా పార్టీ వర్గాలు ప్రకటించాయి. హఠాత్తుగా జగన్ ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్నది హాట్ టాపిక్ గా మారింది. పార్టీ నేతలు ఇప్పటి వరకూ పార్టీ మారుతారని ఎలాంటి సంకేతాలు రాలేదు. ఫలానా పార్టీతో చర్చలు జరుపుతున్నారని ఇంకా చెప్పుకోవడం లేదు. ఇలాంటి సమయంలో హఠాత్తుగా జగన్ పార్టీ నుంచి ఫిరాయింపుల గురించి చెప్పడం.. పోయేవాళ్లను బుజ్జగించడం.. ఆపే ప్రయత్నం చేయడం లాంటివి చేయనని చెప్పడం ఆశ్చర్యకరమే. అంతర్గతంగా ఏదో జరుగుతోందన్న అభిప్రాయం బయట ఉన్న వారికి కలుగుతోంది. ప్రభుత్వం మారినప్పుడల్లా అధికార పార్టీలోకి వలసలు సహజంగానే జరుగుతూ ఉంటాయి. నియోజకవర్గ అభివృద్ధి కోసం - మిగతా3లో



## అయోధ్యలో ఓడించాం, ఇక గుజరాత్ వంతు..

- "రామమందిరం ఆధారంగా చేసుకుని బీజేపీ ఉద్యమం చేసింది.
- అయోధ్యలో ఓడించినట్టే గుజరాత్‌లోనూ బీజేపీని, నరేంద్రమోదీని ఓడించనున్నాం
- అయోధ్యలో రామాలయం నిర్మాణం పేరుతో పేదల భూములను లాక్కున్నారు
- రామాలయ ప్రారంభోత్సవానికి అయోధ్య నుంచి ఒక్కరిని కూడా ఆహ్వానించకపోవడంతో వారు మనస్తాపానికి గురయ్యారు



## బ్రిటన్ నూతన ప్రధాని కీర్ స్టార్మర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘనవిజయం
- ప్రధాని పదవికి రిషి సునాక్ రాజీనామా
- ప్రధాని పీఠం ఎక్కబోతున్న కీర్ స్టార్మర్

# తెలుగు రాష్ట్రాల సీఎంల భేటి శుభ పరిణామం

- తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీపై మంత్రి సత్యకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు
- విభజన చట్టంలోని అంశాలు నీటి సమస్యలపై స్నేహపూర్వకంగా చర్చలు జరగాలి
- రాజకీయాలకు తావు లేకుండా సమస్యల పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం అభినందనీయం
- రెండు ప్రాంతాల మధ్య వైశమ్యాలు పెంచుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చారు
- కేసీఆర్ విద్వేషపూరితమైన వాతావరణాన్ని నెలకొల్పారు



విజయవాడ

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల సీఎంల భేటి శుభ పరిణామమన్నారు. విభజన చట్టంలోని అంశాలు నీటి సమస్యలపై స్నేహపూర్వకంగా చర్చలు జరగాలన్నారు. రాజకీయాలకు తావు లేకుండా సమస్యల పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రెండు ప్రాంతాల మధ్య వైశమ్యాలు పెంచుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చారని విమర్శించారు. కేసీఆర్ విద్వేషపూరితమైన వాతావరణాన్ని నెలకొల్పారని మండిపడ్డారు. ఇప్పటి వరకు రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారన్నారు. గతంలో ముఖ్యమంత్రుల సహకారం లేక కేంద్రం ఏమీ చెయ్యలేక పోయిందని తెలిపారు. చట్టప్రకారమే అన్ని పంపకాలు జరగాలన్నారు. చట్టాన్ని కాదని డిమాండ్లు - మిగతా3లో

# సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలు

-మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని నిర్ణయించారు.
ఈ రోజు సాయంకాలం హైదరాబాదులోని ప్రజాభవన్ లో జరిగిన చంద్రబాబు, రేవంత్ రెడ్డిల సమావేశం ముగిసింది. అయితే సమావేశంలో తెలంగాణ పలు డిమాండ్లను ఏపీ ముందు ఉంచినట్లుగా మీడియాలో వార్తలు వస్తున్నాయి. తమకు రూ. 24 వేల కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించాలని ఏపీ కోరగా... తెలంగాణ నిరాకరించిందని అంటున్నారు. అలాగే, హైదరాబాద్‌లోని ఆస్తులను ఇచ్చేందుకు నిరాకరించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు గ్రామాలు... ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నంలను తమకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు నుంచి సానుకూల స్పందన వచ్చినట్లుగా తెలుస్తోంది.
భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లో గల 5 గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని చంద్రబాబును రేవంత్ రెడ్డి అడిగారని తెలిసింది. ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు పంచాయతీలను విలీనం చేయాలని కోరినట్టు సమాచారం. ఇదే అంశంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిసింది. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు తమకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. అందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరస్కరించారని వార్తలు వస్తున్నాయి.



ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూల్ 9, 10లో పేర్కొన్న ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొనని సంస్థల పంపకాలు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పోరేషన్ అంశాలు, పెండింగ్ విద్యుత్ బిల్లులు, విదేశీ రుణ సాయంతో ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి ఏపీలో పదిహేను ప్రాజెక్టులు నిర్మించగా... ఇందుకు సంబంధించిన అప్పులపై, ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చులు, చెల్లింపులపై చర్చించారని సమాచారం. ఉద్యోగుల విభజన అంశాలపై కూడా చర్చించారు.

# వైసీపీ ఎమ్మెల్యేలు...ఫిరాయింపులా?

-మొదటిపేజీ తరువాయి

పార్టీ మారుతున్నామని వాదించే వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా తెలంగాణలో అదే జరిగింది. గతంలో వైసీపీ హయాంలో నలుగురు ఎమ్మెల్యేలు అదే సిద్ధాంతాన్ని చెప్పారు. అంతకు ముందు వైసీపీ నుంచి టీడీపీలోకి ఏకంగా 23 మంది ఎమ్మెల్యేలు చేరారు. వారు కూడా అదే చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం టీడీపీలో చేరామని చెప్పారు. ఎవరూ అధికార పక్షం నుంచి విపక్షంలో చేరరు. విపక్షం నుంచి అధికార పార్టీలో చేరుతారు. ఇప్పుడు టీడీపీ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చింది కాబట్టి ఆ కూటమి పార్టీల్లోకి సహజంగానే వలసలు ఉంటాయి. అయితే చేర్చుకునేంత భారీ సంఖ్యలో వైసీపీ ఎమ్మెల్యేలు గెలవలేదు. మారాలంటే ఎమ్మెల్సీలు.. ఓడిపోయిన ఇతర సీనియర్లే ఉంటారు. మరి వీరిలో ఎవరు పార్టీ మారబోతున్నారు.. ఏ పార్టీలో చేరబోతున్నారన్నది ఆసక్తికరం. తెలుగుదేశం పార్టీ ఇప్పుడు వైసీపీ నుంచి గెలిచిన పదకొండు మంది ఎమ్మెల్యేల్లో ఎవరైనా వచ్చి చేరుతామన్నా చేర్చుకునే పరిస్థితుల్లో లేదు. కానీ ఎమ్మెల్సీల విషయంలో మాత్రం ప్రత్యేక వ్యూహం అమలు చేయాల్సి ఉంది. శాసనమండలిలో ప్రస్తుతం వైసీపీకి మెజార్టీ ఉంది. ఏ బిల్లును అడ్డుకోగల శక్తి ఉంది. అయితే ఈ అడ్డుకోవడం అనేది పూర్తి స్థాయిలో సాధ్యం కాదు. ఒకటి, రెండు ప్రయత్నాల వరకే సాధ్యం. అయినా సరే టీడీపీకి ఇబ్బందులు వస్తాయి. మండలి చైర్మన్ కూడా వైసీపీకి చెందిన నేతే. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు వస్తే అడ్డుకుంటామని వైసీపీ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. అదే సమయంలో చాలా కీలకమైన బిల్లులు ఆమోదించేందుకు ఏపీ ప్రభుత్వం రెడీ అవుతోందని చెబుతున్నారు. అందుకే ఎమ్మెల్సీలను టీడీపీలో చేర్చుకోవాలన్న ఆలోచలో ఉన్నట్లుగా చెబుతున్నారు.



ఒకరిద్దరికి కాకుండా మూడింట రెండు వంతుల మందిని విలీనం చేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పిటకే ఈ అంశంపై సంప్రదింపులు జరుగుతున్నాయని ఈ విషయం తెలిసే జగన్మోహన్ రెడ్డి ఉంటే ఉంటారు పోతే పోతారని వ్యాఖ్యానించినట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్సీలు నేరుగా ఎన్నికైన వారు కాదు. వివిధ కోటాల్లో ఎన్నికయిన వాళ్లు. వచ్చే ఐదేళ్ల కాలంలో వైసీపీ తరపున ఒక్కరంటే ఒక్కరికీ కూడా ఎమ్మెల్సీ పదవులు దక్కే అవకాశం లేదు. నేరుగా ఎన్నికలు జరిగేది గ్రాడ్యుయేట్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీలకే. ఎమ్మెల్యే, గవర్నర్ కోటాల్లో వచ్చేవన్నీ టీడీపీకే వస్తాయి. స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు కూడా విపక్షంలో ఉన్న పార్టీ గెలుచుకోవడం అంత తేలిక కాదు. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంటేనే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు గెలుచుకోగలుగుతారు. ఈ లెక్కన.. వచ్చే ఐదేళ్లలో ఒక్క ఎమ్మెల్సీ కూడా వైసీపీకి రావడం కష్టం. ఈ లోపు అందరి పదవి కాలం పూర్తవుతుంది. ఎమ్మెల్సీలు అందరూ తమకు మరో అవకాశం రావాలన్నా..రాజకీయంగా కాస్త పలుకుబడి ఉండాలన్నా అధికార పార్టీలో ఉండాలనుకుంటారు. అందుకే టీడీపీ ఆహ్వానాలపై పలువురు సానుకూలంగా స్పందించారనిచెబుతున్నారు. ఉత్తరాంధ్ర, కోస్తాల్లో కూటమికి వచ్చిన మెజారిటీలు చూస్తే ఎవరికైనా వైసీపీకి భవిష్యత్ ఉందని అనుకోరు. ప్రతి నియోజకవర్గంలోనూ యాభై వేల మెజార్టీ కనిపించింది. గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఓడిపోయిన గాజు వాక నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ 95వేలు వచ్చింది. ఇక్కడ ఇండిపెండెంట్ గా పోటీ చేసిన ఓ అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తు కేటాయిస్తే ఐదు వేల ఓట్లు వచ్చాయి. అలాంటి వేవ్ కనిపించింది. వైసీపీ అసలు లెక్కలే లేదన్న అభిప్రాయం ఉంది. గుంటూరు వరకూ అదే పరిస్థితి ఉంది. అందుకే ఎక్కువ మంది వైసీపీ నేతలు.. ముఖ్యంగా కాపు నేతలంతా జనసేన పార్టీ వైపు చూస్తున్నారని చర్చ జరుగుతోంది. అందులో తాజా మాజీ మంత్రులు కూడా ఉన్నారని అంటున్నారు. కొంత మంది ఇటీవల కూటమి ప్రభుత్వంపై సానుకూల ప్రకటనలు చేస్తున్నారు. వారు తమకు ఇష్టమైన పార్టీలతో అంతర్గతంగా చర్చల్లో ఉన్నారని అంటున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ కూడా ఆకర్ష్ కు ప్రయత్నాలు చేస్తోంది. వైసీపీకి భవిష్యత్ లేదని.. విజయమ్మ కూడా కాంగ్రెస్ వైపే ఉన్నారని వైఎస్ ఆత్మీయులందరూ కాంగ్రెస్ లోకి రావాలని పిలుపునిస్తున్నారు. అంతర్గతంగా ఈ విషయంపై కాంగ్రెస్ హైకమాండ్ తో కొంత మంది సంప్రదింపులు జరుపుతున్నారని కూడా అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపును కడప ఎంపీ బరిలో ఉన్న వైఎస్ షర్మిలను ప్రజలు గెలిపించాలని విజయమ్మ కోరారు. మళ్లీ ఆమె జగన్ వైపు వెళ్తారని అనుకోవడం లేదు. ఈ పరిణామాలన్నింటితో పార్టీ నేతల్ని కాపాడుకోవడం అంత తేలిక కాదని జగన్ గట్టి గా నమ్ముతున్నారు. వారిని బుజ్జగించడం కన్నా..ఉంటే ఉన్నారు..పోతే పోయారు అన్నట్లుగా ఉండాలని డిసైడయ్యారని చెబుతున్నారు. అదే భావన ఆయన మాటల్లో వ్యక్తమవుతోందని అంటున్నారు.

# 9, 16 బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల :** శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక అప్డేట్ ఇచ్చింది. శ్రీవారి ఆలయంలో జూలై 16న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో జూలై 9వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఉంటుందని ప్రకటించింది. దీంతో జూలై 9 , 16వ తేదీల్లో తిరుమలలో బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది. తాజా నిర్ణయం కారణంగా జూలై 8, 15వ తేదీల్లో ఎలాంటి సిఫారసు లేఖలు స్వీకరించబడవని టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని ఓ ప్రకటనలో కోరింది. సాధారణంగా సంవత్సరంలో నాలుగు సార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహిస్తుంటారు. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహి స్తారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభ మయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5 గంటలపాటు కొనసాగుతుందని టీటీడీ తెలిపింది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. తిరుమంజనం కారణంగా మంగళవారంనాడు నిర్వహించే అష్టదళపాదప ద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. తిరుపతిలోని శ్రీ కోదండరామాలయంలో జులై నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. జులై 13, 20, 27వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీసీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. జులై 16న ఆణివార ఆస్థానం ఉంటుంది. జులై 30 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగ?తాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 10 నుండి 12వ తేదీ వరకు సాక్షాత్కార వైభవోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు.

## సినిమాలు చేయడం మానొద్దు

-మొదటిపేజీ తరువాయి

ఆశిస్తున్నట్టు చెప్పారు. కాపు సామాజికవర్గం ఆశిస్తున్నట్టు ఐదు శాతం రిజర్వేషన్లను మీ పాలనలో అమలు చేస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. సినిమాలు చేయడం మానొద్దని... సగం రోజులు పాలనకు, సగం రోజులు సినిమాలకు కేటాయించాలని సూచించారు. కృష్ణా జిల్లాకు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని విన్నవించారు.

## సోమిరెడ్డి అవినీతిపై ఆధారాలు ఇస్తా.. దమ్ముంటే విచారణ జరిపించండి: కాకాణి గోవర్ధన్

**తనపై వ్యక్తిగత దుష్ప్రచారానికి పాల్పడుతున్నారన్న కాకాణి**

**2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ లేఔట్లు వేశారని ఆరోపణ**

**సోమిరెడ్డి అనుచరుడు ఆలయ భూములను ఆక్రమించాడన్న కాకాణి**

రాజకీయంగా తనను ఎదుర్కోలేక వ్యక్తిగత దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డిపై మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ మండిపడ్డారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ లేఔట్లు వేశారని... సోమిరెడ్డి అనుచరుడు పోలేరమ్మ ఆలయ భూములను కూడా ఆక్రమించారని చెప్పారు. అక్రమ లేఔట్లపై అప్పట్లోనే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని... 40 లేఔట్లు ఉన్నాయని డివిజనల్ పంచాయతీ అధికారి నివేదిక ఇచ్చారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే విజిలెన్స్ అధికారులు విచారణ చేసి రూ. 6.5 కోట్లు జరిమానా విధించారని.. అయితే, సోమిరెడ్డి జోక్యం చేసుకుని జరిమానా కట్టకుండా చేశారని చెప్పారు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని... దమ్ముంటే ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం విచారణ జరపాలని సవాల్ విసిరారు. పొదలకూరులోని లేఔట్ వారితో నెల రోజులుగా సోమిరెడ్డి లావాదేవీలు జరుపుతున్నారని... చర్చలు సఫలం కాకపోవడంతో నుడా అధికారులతో పోలీసులకు ఫిర్యాదు చేయించారని తెలిపారు. సోమిరెడ్డి అవినీతిపై ఆధారాలు ఇస్తామని... దమ్ముంటే విచారణ జరపాలని ఛాలెంజ్ చేశారు.

## మరోసారి చంద్రబాబును హెచ్చరిస్తున్నా: జగన్

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు. "వైఎస్సార్‌సీపీకి ఓటేశారని 20 ఏళ్ల పిల్లాడిని దారుణంగా కొట్టారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదు. చంద్రబాబు రాష్ట్రంలో భయాకన వాతావరణం సృష్టిస్తున్నారు. శిశుపాలుడి పాపాల మాదిరి ఆయన పాపాలు పండుతున్నాయి. అధికారం మారిన రోజున.. ఆ పాపాలు తన చుట్టుకుంటాయని చంద్రబాబు గుర్తించాలి" అని వైఎస్ జగన్ అన్నారు.
చంద్రబాబు మోసపూరిత వాగ్దానాల వల్లే పది శాతం ఓట్లు పడ్డాయన్న జగన్.. రైతు భరోసా, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. దాడులపై కాకుండా ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని, నాయకులుగా ఉన్న మనం ఎప్పుడూ ఇలాంటి దాడుల సంస్కృతిని ప్రొ?త్సహించే పరిస్థితి రాకూడదని చంద్రబాబుకి జగన్ హితవు పలికారు.
వేంపల్లెలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్త అజయ్‌కుమార్‌రెడ్డిపై టీడీపీ శ్రేణులు దాడి చేశాయి. ఈ దాడిలో అజయ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయన్ను కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైఎస్సార్ జిల్లా మూడు రోజుల పర్యటనకు వచ్చిన జగన్ కార్యకర్త దాడి గురించి తెలుసుకున్నారు. నేరుగా కడప ఎయిర్‌పోర్ట్ నుంచి రిమ్స్‌కు వెళ్లారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అవసరమైన సాయం చేస్తామని అజయ్‌కు ఆయన భరోసా ఇచ్చారు.

## ప్రజల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన

**నెల్లూరు:** ప్రజల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన ఉంటుందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంత్రి నారాయణ నివాసంలో ఎమ్మెల్యేలతో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి ఈరోజు(శనివారం) భేటీ అయ్యారు. జిల్లాలో సమస్యలు, అభివృద్ధిపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అపరిష్కృత సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిపై అధికారులతో చర్చించి కలసి కట్టుగా పని చేస్తామని అన్నారు. పార్టీ బలోపేతానికి, జిల్లా అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల ఐక్యతతో కలసి కట్టుగా పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

**ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం: సోమిరెడ్డి**

ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. జిల్లాలో పోర్ట్, ఎయిర్ పోర్ట్ అర్థాంతరంగా ఆగిపోయాయని చెప్పారు. జిల్లాలో సెజ్‌లు, పరిశ్రమలపై దృష్టి సారించే విషయంపై ఈ సమావేశంలో చర్చించుకున్నామని అన్నారు. జిల్లాలో శాశ్వత పట్టాల పేరుతో ల్యాండ్ స్కాం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు న్యాయం చేసేందుకు, పరిశ్రమలు, పెట్టుబడులు రాబట్టేందుకు కలసికట్టుగా కృషి చేస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల సీఎంల భేటి శుభ పరిణామం

-మొదటిపేజీ తరువాయి



పెడితే దానిపై చర్చ జరగాలన్నారు. లక్ష పదివేల కోట్ల అప్పుతో ఏపీ ఉందని.. అన్యాయం జరిగింది ఏపీకే అని చెప్పుకొచ్చారు. రాజధాని లేని రాష్ట్రం ఏపీ అని అన్నారు. డిమాండ్లు పెట్టడంలో తప్పులేదు కానీ అత్యాశపరమైన డిమండ్లు కరెక్ట్ కాదన్నారు. అన్ని సమస్యలను ఇద్దరు కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు అన్యాయం జరిగిన రాష్ట్రం ఏపీ వైపే కేంద్రం ఉందన్నారు. పోలవరం, రైల్వే జోన్‌కు కేంద్రం సహకారం ఉందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## చిత్తూరు..ప్లేట్ ఫిరాయించేశారు

**తిరుపతి :** చిత్తూరు జిల్లాలో వైసీపీకి షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులంతా టిడిపిలో చేరేందుకు సిద్ధపడిన సంగతి తెలిసిందే. తాజాగా చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్, ఇతర కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధమైంది. వారంతా మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధపడటం విశేషం. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చిత్తూరులో మెజారిటీ కార్పొరేషన్ లో అప్పటి అధికార వైసిపి ఏకగ్రీవాలు చేసుకుంది. ఏకపక్ష విజయాలను సొంతం చేసుకుంది. కానీ ఇప్పుడు సీన్ మారింది. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో.. చిత్తూరు కార్పొరేషన్ కార్యవర్గమంతా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధపడటం విశేషం. చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి తో సహా పలువురు కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. స్థానిక టిడిపి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో చాలామంది కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు సిద్ధమయ్యారు. దీంతో వైసిపి పాలకవర్గం పదవి కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓటమితో చిత్తూరు జిల్లాలో ఆ పార్టీ కకావికలమవుతోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులు పక్క చూపులు చూస్తున్నారు. ఫ్యాన్ పార్టీలో కొనసాగితే పొలిటికల్ ఫ్యూచర్ ఉండదని భావిస్తున్న చాలామంది ప్రతినిధులు పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారు. అయితే అధికార టిడిపి నుంచి అంతగా సానుకూలత రావడం లేదు. అయితే చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచే వైసీపీకి షాక్ ఇవ్వమని భావిస్తున్నారు. తొలుత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని వ్యూహం పన్నారు. ఇప్పుడు చిత్తూరు నగరపాలక సంస్థను సైతం హస్తగతం చేసుకోవాలని భావిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 2021లో చిత్తూరు నగరపాలక సంస్థకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 50 డివిజన్లోకు గాను అప్పట్లో వైసిపి 37 స్థానాలను ఏకగ్రీవంగా గెలుచుకుంది. అయితే అప్పట్లో ప్రత్యర్థులుగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలను భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే రాష్ట్రంలో అధికారం చేతులు మారడంతో.. కార్పొరేషన్ ప్రతినిధులు ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే వద్దకు క్యూ కడుతున్నారు. అయితే హై కమాండ్ నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదు. వచ్చిన వెంటనే చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు మెజారిటీ కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరడం ఖాయంగా తేలుతోంది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 07.07.24 ఆదివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# ప్రాధాన్యత ఇవ్వండి

### అధికారుల సమీక్షలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 6)



అద్దంకి నగర పంచాయతీ కార్యాలయం నందు మున్సిపల్, పలు శాఖల అధికారులతో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు దళిత నేత సంఘసంస్కర్త మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వారి వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధికారులతో సమీక్షిస్తూ.. పట్టణంలో మంచినీటి సౌకర్యం కోసం అంతర్గత సిమెంట్ రోడ్లు ఎడాపెడా పగలగొట్టి పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలివేయడం బాధ్యత రాహిత్యమని, వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. అంతేగాక పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీ కాలువల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో సింగరకొండ వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే టిడ్కో గృహాలకు విద్యుత్,తాగు నీరు అందేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నామ్ హైవే రోడ్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించాలని,గోపాలపురం,ఏల్చూరు గ్రామాల పరిధిలో రోడ్డు విస్తరణ లేకపోవడంతో ఎదురు ఎదురుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధ ప్రాతిపదికన నామ్ హైవే పనులు పూర్తి చేయాలన్నారు, అలాగే పట్టణంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాహనాలు రాకపోకలకు వీలుగా పోలీసు అధికారులు సమన్వయం చేసుకుని సిగ్నల్ లైట్ లను ఏర్పాటు చేయాలని నామ్ హైవే అధికారిని ఆదేశించారు. అగ్నిమాపక కేంద్రానికి స్థలాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో కలుషితం లేని మంచినీటిని సరఫరా చేసేలా పైప్ లైన్లను సరి చూసుకోవాలని, మరుగు కాల్వలలో ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు పారిశుద్ధ్య పనులు చేయాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే దిశగా స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కమీషనర్‌కు సూచించారు. గత ప్రభుత్వంలో ఏర్పడిన కాలనీలలో ఎన్ని గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని ఆరా తీశారు. వాటికి కావలసిన మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డి.ఈ కి ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్య ఉన్న సంబంధిత ప్రాంతాలలో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు,తీగలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గుండ్లకమ్మ నది తీర ప్రాంతంలో అధికారులు గుర్తించిన చోటే ఇసుక తవ్వకాలు జరపాలని, ఇష్టారీతిన తవ్వకాలు చేపడుతుండడంతో వంతెన దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం (తరువాయి 4లో...)



## అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందుబాటులో ఉంచాలి

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా


(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. శనివారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, గనులు, భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తోపాటు ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ, ఏఎస్పీ నాగేశ్వరరావు, గనులు, భూగర్భ వనరుల జిల్లా అధికారి జగన్నాధ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం సిఎస్ ఆదేశాల (తరువాయి 4లో...)



## పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన సర్పంచ్ తాటిపర్తి వనజ

### గత నాలుగు నెలలుగా అందుబాటులో లేని గుమస్తా
### ప్రజా సమస్యలకు దిక్కెవరు
### ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ తాటిపర్తి వనజ



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 6)

అవును ఆమె శాంతవంతురాలు. ఎంతో ఓర్పు నేర్పు వినయ విధేయతలతో సమస్యలు తెలుసుకుని ప్రజల పట్ల సానుకూలంగా వారి వారి సమస్యలపై ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల హృదయాలను గెలుసుకుంటున్న సింగరాయకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటిపర్తి వనజ. రాష్ట్రంలోని సర్పంచ్ ఎన్నికల్లో రెండో స్థానములో గెలిచి రాష్ట్ర చరిత్రలో సింగరాయకొండ సర్పంచి స్థానం ఎంతో ప్రాముఖ్యతను చాటుకుంది. అదే విధంగా ప్రజా పరిపాలన కూడా సర్పంచి తాటిపర్తి వనజ ప్రజలకు సేవచేస్తుంది. ఆ సేవ చేసే భాగ్యం ఆమెకు లభించడంతో విద్య కూడా ఆమెకు ఒక వరం గా మారింది .ఆ వరమే ఆమె నోటి వాక్చాహిత్యం. ఎదుటి వ్యక్తులకు ఎంతో ఆమె మాటలు ఇంకొంచెం సేపు ఆమె మాట్లాడుతున్న మాటలు వినాలనిపిస్తుంది అని సాక్షాత్తు అన్ని వర్గాల ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎంతో ఓర్పు నేర్పు సహనంతో (తరువాయి 4లో...)

## ఎమర్జెన్సీ లాండింగ్ రోడ్డు వద్ద దారుణ హత్య

### వివాహేతర సంబంధం కారణం అంటున్న పోలీసులు
### సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 6)

వివాహేతర సంబంధం కారణంగా సింగరాయ కొండ సమీపంలో 16వ నంబర్ జాతీయ రహదారి ఎమర్జెన్సీ లాండింగ్ రోడ్డు వద్ద జరిగిన వ్యక్తి మృతికి వివాహేతర సంబంధంగా పోలీస్‌లు దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం సింగరాయకొండ పోలీస్‌లకు అందిన సమాచారం మేరకు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. పోలీస్‌లకు అందిన సమాచారం మేరకు బై పాస్ రోడ్డు మార్గం లో ఒక మహిళతో ఉన్న వివాహేతర సంబంధం ఈ సంఘటనకి దారి తీసినట్లు పోలీస్ లు భావిస్తూ విచారణ చేపట్టారు. జాతీయ రహదారి 16 లోని ఎమర్జెన్సీ లాండింగ్ రోడ్డు పక్కన రాత్రి సమయంలో లక్ష్మీ అనే మహిళతో సన్నిహితంగా ఉండే గోపి నాగరాజులు ఘర్షణ పడ్డ సందర్భంలో గోపి తలకు గట్టి దెబ్బ తగలడంతో అతను అక్కడికక్కడే మరణించాడని పోలీస్‌లు భావిస్తున్నారు. సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై తుళ్లూరు శ్రీ రాంలు తమ సిబ్బంది తో విచారణ చేపట్టారు. జాతీయ రహదారి పై జరిగిన సంఘటనతో అప్రమత్తం అయిన పోలీస్ సిబ్బంది సంఘటనకి దారి తీసిన పూర్వాపరాలు విచారించారు. సంఘటన సమాచారం అందుకున్న ఒంగోలు డీఎస్పీ కిషోర్ బాబు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. సింగరాయకొండ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బ్రాంచ్ ఎంపికే

# భవిష్యత్తుకు తొలిమెట్టు

### బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగాఫైర్ కు విశేష స్పందన
### ఘనంగా బ్రిలియంట్ ఇంజనీరింగ్ మాక్ వెబ్ కౌన్సెలింగ్
### పలు ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీలు హాజరు
### బ్రిలియంట్ కృషి అభినందనీయం
### ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

ఇంజనీరింగ్ కోర్సుల్లో బ్రాంచ్ ఎంపికే భవిష్యత్తుకు తొలిమెట్టు అని, బీటెక్‌లో ప్రతి బ్రాంచ్ ఉత్తమమైనదేనని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఇంజినీరింగ్, మెడికల్ స్టూడెంట్స్ కోసం ఒంగోలు బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ఆధ్వర్యంలో ఈ శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒంగోలు పట్టణంలోని గుంటూరు రోడ్ లో గల ఎ1 ఫంక్షన్ హాల్లో ప్రత్యేక మాక్ వెబ్ కౌన్సెలింగ్ ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించారు. బ్రిలియంట్ సంస్థల అధినేత డాక్టర్ న్యామ తుల్లా భాష సంచాలకత్వంలో నిర్వహించిన ఈ మాక్ వెబ్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో పలు జిల్లాలు, వివిధ రాష్ట్రాలకు సంబంధించిన అనేక ఇంజనీరింగ్, ఎంబీఏ మెడికల్ ఐఏఎస్ అకాడమీలు కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తొలుత ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగిస్తూ బ్రిలియంట్ విద్యా సంస్థలు ప్రతి ఏటా మాక్ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లాలోని సాంకేతిక విద్య విద్యార్థులకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు కోర్సులో చేరిన మొదటి సెమిస్టర్ నుంచే తరగతులను సీరియస్ గా అధ్యయనం చేయడం ద్వారా భవిష్యత్తు విద్యలో రాణిస్తారని, మంచి భవిష్యత్తును (తరువాయి 4లో...)



# బ్రాంచ్ ఎంపికే భవిష్యత్తుకు తొలిమెట్టు













చేరుకుంటారని అన్నారు. రిటైర్డ్ డి.జి.పి. కె.ఆర్.ఎం. కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతగా చదవడం వలన కుటుంబానికే కాక దేశానికి కూడా సేవ చేస్తున్నట్టు అని పేర్కొన్నారు. మా వెబ్ కౌన్సిలింగ్ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో ప్రముఖ యూనివర్సిటీల నుండి, వైస్ ఛాన్సులర్స్, ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్స్, ఛైర్మన్ లు పాల్గొని విద్యార్థులకు అవసరమైన కెరీర్ గైడెన్స్ కి సంబంధించిన విషయాలపై విశేషంగా అవగాహన కల్పించారు. దేశంలోనే పేరెన్నికగన్న ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీ లు తమ విద్యా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల, ఒంగోలులోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాల, శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల తదితర పలు కళాశాలలు, ఎస్ ఆర్ యూనివర్సిటీ, హోటల్ మేనేజ్మెంట్ కళాశాల, ఫార్మసీ కళాశాల, ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి స్టూడెంట్స్ కి కావాల్సిన సమాచారాన్ని అందించారు. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు హాజరై స్టడీలోన్‌కు సంబంధించిన విషయాలను వివరాలకు వివరించారు. స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా వారు సబ్సిడీ కూడిన ఎడ్యుకేషన్ లోన్స్ మంజూరు చేయుటకు సంసిద్ధత వ్యక్తం చేశారు. బ్రిలియంట్ విద్యాసంస్థ చైర్మన్ న్యాయమతుల్లా భాష మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నా మని, వేలాది మంది స్టూడెంట్స్ ఈ సదవకాశం వినియోగించుకొని ఉన్నత చదువులు చదువుతూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం చివరిలో రిటైర్డ్ డిజిపి కె ఆర్ ఎం కిషోర్ కుమార్ లాప్ టాప్ లక్కీ డిప్ కూపన్ ల ను డ్రా తీశారు. విజేతలుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి లాప్టాప్ కంప్యూటర్లను హాజరైన అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బ్రిలియంట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహూర, ఒంగోలు క్వీస్ ఇంజినీరింగ్ కాలేజీ చైర్మన్ నిడమానురి నాగేశ్వరరావు, హర్షణీ విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, నాగార్జున డిగ్రీ కాలేజీ చైర్మన్ రాం ప్రసాద్, ఖలీఫాతుల్లా బాషా,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నైనాల రామకృష్ణ, బ్రిలియంట్ కోర్స్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ ఆకీల్, ఈవెంట్ మేనేజర్ నాగార్జున, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన సర్పంచ్ తాటిపర్తి వనజ

సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిపాలన ముందుకు సాగిస్తుంది. ఇక్కడే డామిట్ కదా అడ్డం తిరిగింది. సింగరాయకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి గత నాలుగు నెలల క్రితం నుంచి పైగానే ఇక్కడ గుమస్తా విధి నిర్వహణ కార్యక్రమానికి విధులకు హాజరు కాకపోవటం గ్రామపంచాయతీ ప్రజలకు శాపంగా మారింది. ఇక్కడ అధికారి రాడు ప్రజా సమస్యలు పరిష్కారం కాదు. మరి పరిపాలన యంత్రం ఎలా ముందుకు సాగాలి. ప్రజలు అవసరాలు ఎవరు తీర్చాలి. గుమస్తా పంచాయతీ కార్యాలయానికి రాకపోతే ప్రజలకు ఉన్న సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలని సర్పంచ్ తాటిపర్తి వనజ గత నాలుగు నెలల క్రితం నుంచి ఎంతో ఓర్పు నేర్పు వినయ విధేయతలతో ఆమె శాంతంగా గుమస్తా ప్రజల పట్ల పని విషయంలో ఆలోచించింది. ఎంతకీ సింగరాయకొండ గ్రామపంచాయతీకి గుమస్తా విధులకు రాకపోవటంతో ఒక్కసారిగా ఆమెకు కోపం కట్టలు తెంచుకొని వచ్చింది ఉవ్విత్తిన సముద్రపు కెరటాలు ఒక్కసారిగా అనుకోకుండా రాకాసి అలలు ఏ విధముగా సునామీ లాగా కట్టలు తెలుసుకొని గ్రామాల్లోకి అలలు ఏ విధంగా వస్తాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అదే తరహాలో సర్పంచి తాటిపర్తి వనజకి అదే తరహాలో కోపం వచ్చింది. గుమస్తా విషయంలో ఇక చేసేది ఏమీ లేక ఆమె కోపానికి ఒకే మార్గం ఎంచుకుంది. గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో అడుగుపెట్టిన వెంటనే గుమస్తా రూమ్ కి ఉన్న తలుపులు క్లోజ్ చేసి ఉన్న తాళం కి అదనముగా మరొక తాళం అమర్చి లాక్ చేసింది. దీంతో ఇటు పంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఇందుకు కారణం ఉంది. ప్రజా సమస్యలు పరిష్కరించవలసిన పంచాయతీ గుమస్తా గత నాలుగు నెలల క్రితం నుంచి ఎందుకని రావడం లేదు. ఎవరు ఆపుతున్నారు.కారణం ఏమిటి గుమస్తా పోస్టు ఉన్న వ్యక్తి విధి నిర్వహణలో డ్యూటీలో పాల్గొనవలసిన అవసరం ఉంది.

ఎవరు అడ్డుకట్ట వేస్తున్నారు. ఎందుకు విధులకు రావడం లేదు .అలాంటప్పుడు ప్రజా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారు అన్న విషయంపై సర్పంచి తాటిపర్తి వనజ లోతుగా ఆలోచించి ఆమె ఒక్కసారిగా శనివారం సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసింది అంటే ముక్కు తాడు వేసింది . ఈ విషయం గ్రామపంచాయతీ ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఎవరు ఏమనుకున్నా నా ధ్యేయం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించి ప్రజలకు మేలు చేయడమే సర్పంచ్ తాటిపర్తి వనజా ధ్యేయం. ఏది ఏమైనా సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయానికి గుమస్తా పోస్టు భర్తీ చేసే విషయంలో సంబంధిత శాఖ అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుని పంచాయతీ కార్యాలయానికి నూతనంగా గుమస్తా పోస్టు విషయంలో ఎవరిని నియమిస్తారు. ఎప్పుడు వస్తారు డ్యూటీకి ప్రజా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు అన్న విషయంపై పంచాయతీ ప్రజలు చెప్పుకుంటున్నారు. తాటిపర్తి వనజ సింగరాయకొండ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బహుశా ఆమె శాంతంగా ఉండేది. ఇప్పుడు ఒక్కసారిగా ఆమెకు కోపం రావడం బహుశా పంచాయతీ ప్రజల అభివృద్ధికే ఆమె శ్రేయస్సు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి




అధికారంలోకి రాగానే మే , జూన్,జులై నెలలకు సంభంధించి రూ.3 వేలు, పెంచిన పింఛన్ రూ.4000 కలిపి మొత్తం రూ.7,000లు ఇంటింటికి వెళ్లి మొదటి రోజు దాదాపుగా 90% లబ్ధిదారునికి అందించిన ప్రతి అధికారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఆయా పథకాలను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమతమని కొనియాడారు. పేదలు,కార్మికులు,కర్షకుల కడుపు నింపే అన్న క్యాంటీన్ లను రాష్ట్రవ్యాప్తంగా అతి త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు,రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ రాబోతుందని స్పష్టం చేశారు. నగర పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వంలో చేస్తూ మధ్యలో, ఆగి ఉన్న నిర్మాణాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బొమ్మనంపాడు లేఅవుట్ కు విద్యుత్, తాగునీటి సరఫరా అందించాలని, అంతేకాక లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని,అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడిపేలా సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందుబాటులో ఉంచాలి

మేరకు జిల్లాలోని ఇసుక స్టాక్ పాయింట్లను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ఇసుక నిల్వను, జరుగుమల్లిలోని రెండు ఇసుక స్టాక్ పాయింట్లను సందర్శించారు. ఇక్కడి నిల్వ, దీనికి సంబంధించిన ప్రధాన వనరుల వివరాలను వారికి జగన్నాథరావు వివరించారు.





## సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రమణరావును కలిసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొండాయపాలెం రైల్వే గేట్, కరెంట్ ఆఫీస్ సెంటర్ రైల్వే గేట్ నందు ఆర్ఓబిలు , ఆర్‌యుబిల ప్రపోజల్ సంబంధందిత విషయాలు సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రమణారావు, ఆర్ అండ్ బి అధికారులతో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల కొండపై 16 దుకాణాల షిఫ్టింగులు?

**ఎన్నికల్లో కష్టపడినందుకు వైసీపీ కార్యకర్తలకు నజరానా**

**భూమన ఇంటిలోనే ప్రొసీడింగుల పంపిణీ ?**

**ఇవి చెల్లుబాటు అవుతాయో లేదో తెలియక అయోమయంలో లబ్ధిదారులు..!**

(షణ్ముఖ వెలుగు, తిరుపతి, జులై 6)

ఎన్నికల్లో తమ వైపు నిలబడి కష్టపడి పనిచేసినందుకుగాను వైసీపీకి వీర విధేయులుగా ముద్రపడిన 16 మంది కార్యకర్తలకు తిరుమల కొండపై లైసెన్స్‌లను కీలకమైన ప్రాంతాలకు షిఫ్టింగులు చేస్తూ, భూమన కుటుంబం నజరానాగా ప్రొసీడింగులు అందజేసినట్లు తెలిసింది. ఈ ప్రొసీడింగుల పంపిణీ కూడా పాత తేదీలతో నిన్నటి గురువారం రోజు తిరుపతిలోని భూమన కరుణాకర రెడ్డి స్వగృహంలోనే టీటీడీ అధికారులు, తమ సిబ్బందితో కలిసి వారి చేత పాత తేదీలతో సంతకాలు చేయించి ఆ ప్రొసీడింగ్ పత్రాలను తమ కార్యకర్తలైన వారికి తమ స్వహస్తాలతో ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వైసీపీ అభ్యర్థి చేతుల మీదుగా అందజేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే పాత తేదీలతో ప్రొసీడింగ్ పత్రాలను అందుకున్న వైసిపి విధేయులు ఇప్పుడు ఈ పత్రాలను అమలు చేసేది ఎలా కుదురుతుందో అర్థం కాకుండా అయోమయంలో పడిపోయారు. ప్రధానమైన కీలకమైన ప్రాంతాలకు షిఫ్టింగులు చేస్తూ చేసిన ఈ పత్రాలు అమలు చేయాల్సిన బాధ్యత ఇప్పటి టీటీడీ ఈవో అధికారులదే. ఇప్పటి ఎన్డీఏ ప్రభుత్వంలో నియమించబడిన ఈవో శ్యామలరావు ఈ వివాదాస్పదమైన ప్రొసీడింగు పత్రాలను అసలు అమలు చేస్తారా? లేక తిరస్కరిస్తారా... అనే అయోమయంలో లబ్ధిదారులు ఉన్నారు. ఫిబ్రవరిలో జారీ చేసినట్లు పాత తేదీలతో విడుదలైన ఈ దుకాణాల షిఫ్టింగ్‌ల ప్రొసీడింగ్ పత్రాలు ఇప్పటిదాకా లబ్ధిదారులకు ఇవ్వకుండా కేవలం ఎన్నికల్లో తన కుమారుడు గెలిచిన తరువాతనే అందిస్తామని అప్పటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆంక్షలు విధించారట. అప్పటిదాకా అంటే నిన్నటి వరకు వాటిని టిటిడి రెవెన్యూ కార్యాలయంలోని ఏఈఓ, కేస్ వర్కర్ ల ద్వారా అలాగే ఉంచేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం ద్వారా తెలిసింది. ఇక ఎన్నికల్లో ఓడిపోయిన వైసీపీ వేరే విధేయుల ఒత్తిడితో తప్పని స్థితిలో ఈ దుకాణాల ప్రొసీడింగ్ పత్రాలను తమ ఇంటికే తెప్పించి వాటిని పంపిణీ చేయడం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. వాస్తవానికి దీనిని ఫిబ్రవరి నెలలో వైసీపీ పాలన లో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన భూమన కరుణాకర్ రెడ్డి పాలకమండలి అజెండాలో తీర్మానం లేకుండా, కేవలం టేబుల్ ఐటమ్ గా అప్పటికప్పుడు తెప్పించుకుని, వైసీపీకి వీర విధేయులుగా మెలిగిన 16 మందికి షాపులను ప్రధాన ప్రాంతాలకు షిఫ్టింగులు చేస్తూ, అందులో ఓ వ్యక్తికి అసలు చలామణిలో లేని ఒక హాకరు లైసెన్సును సృష్టించుకుని దాన్ని దుకాణంగా మార్పు చేసి, కీలకమైన ప్రాంతంలో ఈ దుకాణాన్ని నిర్మించి ఇవ్వాలని, మిగిలిన వారికీ ఇలాగే దుకాణాలను కొండపై కీలకమైన ప్రాంతాల్లో నిర్మించి ఇవ్వాలని వివాదాస్పదమైన ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దాన్ని ఎన్నికల లబ్ధి కోసం వాడుకొని ఇంత కాలానికి తప్పని స్థితిలో లబ్ధిదారులకు అందించారు. అయితే ఇప్పుడు లబ్ధిదారుల పరిస్థితి అగమ్య గచరంగా తయారైంది. చివరికి ఈ ప్రొసీడింగ్ పత్రాలను న్యాయస్థానానికి తీసుకెళ్లి అనుకూలమైన ఉత్తర్వులు తెచ్చుకునేందుకు వైసీపీ వీర విధేయులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గతంలో ముగ్గురు కార్యనిర్వహణాధికారులు వ్యతిరేకించిన 9 దుకాణాలకు సంబంధించిన ఒక ప్రతిపాదన కూడా అప్పటి ఈవో ధర్మారెడ్డి సహకారంతో న్యాయస్థానానికి వెళ్లి అనుకూలమైన తీర్పు తెచ్చుకున్నారు. వాటి ద్వారా 9 దుకాణాలను నిర్మించి కీలకమైన ప్రాంతాలలో హోటల్లుగా మార్చుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన న్యాయస్థానం ఆదేశాలను తాజాగా ప్రొసీడింగు పత్రాలను పొందిన 16 మంది తమకు అనుకూలమైన తీర్పు తీసుకొచ్చుకునేందుకు ఉపయోగించుకోవాలనే ప్రయత్నాలలో ఉన్నట్టు సమాచారం.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)

స్వాతంత్ర్య సమర యోధుడిగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని దళిత నాయకులు అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పొదిలి మండల దళిత నాయకులు సురేష్ మాదిగ ముక్కర కిరణ్, పందింటి రవి, ఆదిమూలపు రవి కరటి, అశోక్ కుమార్, ఖయ్యూమ్ ఖుద్దుస్, బుదలా కమలాకర్, నెహెమియా ఠాగూర్, నాగేశ్వరరావు, గాలిముట్టి నరసింహారావు, అప్రెస్ రవి, నాగులు, సామేలు, బెంజిమాన్, ఆనంద్, ఎలీషాబాబు, అంతోని, ఆరోను, ఐజాక్, పందు, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల బాలయ్యకు వైసీపీ నాయకుల ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6) కొండాపురం మండలం ఆదిమూర్తిపురం గ్రామంలో వైసిపి కార్యకర్త తుమ్మల బాలయ్యను పరామర్శించి, మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు వారి కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉదయగిరి ఇంచార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ఏర్పాటు కార్యక్రమంలో టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు కొత్తపట్నం బస్టాండ్, కోలాస్ హెూటల్ వద్ద గల అన్న క్యాంటీన్లో బయట ఊరి నుండి వచ్చే ప్రజలకు, నగరంలోని పేదలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 29వ తెలుగుదేశం పార్టీ నాయకురాలు, తెలుగునాడు అంగన్వాడీ-డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, ఆమెతో పాటు టీడీపి నాయకులు, కార్యకర్తలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేఎన్ఆర్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రయత్నం

## జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)
పేదల విద్యా ప్రదాయిని కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్ దయనీయ పరిస్థితిని మున్సిపల్ శాఖ మంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి మౌలిక వసతులు మెరుగుపరచేందుకు ప్రయత్నిస్తామని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. నెల్లూరు రూరల్,బివి నగర్ కెఎన్ఆర్ స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రులు జనసేన పార్టీని ఆశ్రయించినందున వారి అభ్యర్థన మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ స్కూల్ ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సార్లు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి పాతిక సంవత్సరాలు నడుపుతున్న ఈ హై స్కూల్ నందు ఆరుబయట బోధనలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ వస్తున్నందున ఉచితంగా విద్య బోధించే మరే ఇతర సంస్థలు దగ్గరలో అందుబాటులో లేనందున ఒత్తిడితో ఇక్కడ అడ్మిషన్లు పెరిగాయన్నారు. దాదాపుగా 2000 మంది ఉచితంగా విద్యాబోధన సాగిస్తున్న ఈ స్కూల్ లో 6 నుంచి 10వ తరగతి వరకు 32 సెక్షన్లు ఉంటే దాదాపుగా 11 సెక్షన్లకు టీచర్లు కరువయ్యారన్నారు. కేవలం 22 రూములను కలిగి ఉంది ఒక్కొక్క రూమ్ లో 90 నుంచి 100 మంది కిక్కిరిసి చాలా కష్టంగా విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. 2000మంది విద్యార్థులు ఉన్న స్కూలుకి అసిస్టెంట్ కూడా లేరన్నారు. హాస్టల్ వసతి చూసినట్లయితే 130 మంది పిల్లలకు మూడే రూములే ఉండి చాలా ఇబ్బందికరమైన జీవనం సాగిస్తున్నారన్నారు. విద్యార్థులకు అవసరమైన టాయిలెట్లు , మంచి నీటివసతులు సరిగా లేవన్నారు. కొన్ని సెక్షన్లో స్కూల్ బెంచిలు లేక కొంతమంది నేలపైన మరి కొంతమంది ఆరుబయట చెట్టు కింద చదువుకుంటున్నారన్నారు. ఒకటి నుంచి ఐదు తరగతులు చదివే బడికి కూడా అదే పరిస్థితి 500 విద్యార్థులు ఉన్న ఈ స్కూల్లో కేవలం రెండు సబ్జెక్టులకు మాత్రమే టీచర్లు వస్తూ మిగిలిన వాటికి లేకపోవడం దయనీయమైన పరిస్థితి ఉందన్నారు. ఫస్ట్ ఫ్లోర్లో దాదాపుగా 80% పూర్తయిన ఒక భవనానికి పూత పని చేయిస్తే కొంతవరకు క్లాసు రూములకు ఉపశమనం లభిస్తుందన్నారు. మరో పక్క ప్రారంభించిన రూములకు స్లాబులు వేయకపోవడం వల్ల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయన్నారు.

వైసిపి ప్రభుత్వం నాడు నేడు పనులను హడావిడి చేసింది తప్ప ఉచిత విద్యను ప్రోత్సహించే విధానాన్ని అవలంబించలేదన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఉచితంగా విద్యను అందించే విద్యాసంస్థలు లేకపోవడం వల్ల తల్లిదండ్రులు ఒత్తిడి తో ఇక్కడ అడ్మిషన్లు పెరిగి దిక్కుతోచని పరిస్థితుల్లో యజమాన్యం ఉందన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో కాలయాపన చేసిన వైసిపి ప్రభుత్వం పేదలకు విద్యను అందించడంలో విఫలమైందన్నారు. జనసేన ఆశయాల్లో ముఖ్యమైనది నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు జనసేన పార్టీ ఎప్పుడు తోడుంటుందన్నారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి అలానే ప్రభుత్వం ఏర్పడి 15 రోజులే గడిచినందున ఇక్కడ ఈ దుస్థితిని మున్సిపల్ శాఖ మంత్రులు మంత్రి పొంగూరు నారాయణకి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి , కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చి వీరి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించే వరకు జనసేన పార్టీ తరఫున తోడుగా ఉంటామని తెలియజేశారు. దాదాపుగా 2500 మంది పేద విద్యార్థులను నిర్వహిస్తున్న యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నుంచి స్కూలుకి అన్ని విధాల సహాయ సహకారాలు అందే విధంగా జనసేన పార్టీ తరఫున కృషి చేస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,హేమచంద్ర యాదవ్,మౌనిష్,ఇషాక్, బన్నీ తదితరులు పాల్గొన్న పాల్గొన్నారు.

# పాదయాత్ర చేస్తున్న వారికి ఇమ్మడి అభినందనలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 6)
ఎన్డీఏ కూటమి మార్కాపుం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గెలుపొందిన సందర్భంగా బోయలపల్లె పోలిరెడ్డి, తమ స్వగ్రామం అయిన కొలభిమునిపాడు గ్రామం నుంచి తిరుపతి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేస్తున్న మార్గంలో వారి ఆహ్వానం మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, హుస్సేన్ ఖాన్, పిన్నెబోయిన శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, ఇ శ్రీనివాసులు, శివకృష్ణ, పిచ్చయ్య, ఫణి, ఐతా సుబ్బిశెట్టి, వెంకటేశ్వర్లు, జనసేన, తెలుగుదేశంపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎన్ కండ్రిగ మండలలో ఎంపీ గురుమూర్తి పర్యటన
# కార్యకర్తలకు అండగా ఉంటాం
## అందరూ కలసి కట్టుగా ఉండండి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 6)
ఆలత్తూరు గ్రామంలో టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కత్తి చెంచమ్మ కుమార్తెలను ఎంపీ గురుమూర్తి పరామర్శించారు. బాలకృష్ణమ్మ ఆశ్రమం కూడలిలో ఎంపీ నిధులతో బస్సు షెల్టర్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ ఇంచార్జి తొలుత నూకతోటి రాజేష్‌తో కలిసి నేడు బిఎన్ కండ్రిగ మండలం ఆలత్తూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కత్తి చెంచమ్మ కుమార్తెలని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సంఘటన గూర్చి ఇది వరకే జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే న్యాయం జరుగుతుందని వారికి తెలిపారు. ఆలత్తూరు బాలకృష్ణమ్మ కూడలి ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు వర్షాకాలంలో, వేసవి కాలంలో అక్కడ బస్సు కోసం వేచియుండేందుకు నిలువ నీడ లేదని సమస్యకు పరిష్కారం చూపాలని ఆలత్తూరు గ్రామస్తులు కోరగా ఎంపీ నిధుల నుంచి బస్సు షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని, వారికి ఎంపీ గురుమూర్తి హామీ ఇచ్చారు. వెనువెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపినందుకు గ్రామస్థులు ఆయనకీ కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆలత్తూరు అంకమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో హింసను ప్రేరేపిస్తున్నారని ఇది ఆటవిక రాజ్యం కాదని గుర్తుంచుకోవాలని, ప్రజలు చైతన్యవంతులని అన్నీ గమనిస్తుంటారని ఒక పక్షానికో, వ్యక్తులకో కొమ్ము కాయకుండా పారదర్శక, శాంతియుతమైన పాలన అందించాలని అధికార పక్షాన్ని కోరారు. ఎలక్షన్లు ముగిసిన పిదప ప్రజలు వారి వారి వ్యాపారాలు వారి జీవన విధానానికి తగినట్టు వారికీ శాంతియుత వాతావరణం కల్పించాలని అలా కాకుండా అధికారం ఉందని అదుపు తప్పితే శాంతిభద్రతలు అదుపు తప్పే అవకాశం ఉందన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా అధికార పక్షం అన్యాయం వైపు కొమ్ము కాసినా ప్రజల వైపు, న్యాయం వైపు మనం కచ్చితంగా నిలబడాల్సిన సమయం ఇది కలిసి పోరాడుదాం, పోరాడి ప్రజల మన్ననలు పొందే విధంగా ఉందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ వైపు నుంచి న్యాయవాదులను ఏర్పాటు చేసి న్యాయ సహాయం అందించి కార్యకర్తలకి భరోసా ఇవ్వమని తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రింట్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మల్లిఖార్జున



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 6)
ఎపియుడబ్ల్యుజె అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక శనివారం మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా పెద్ద దోర్నాలకు చెందిన చింతగుంట్ల మల్లికార్జునను ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా (ఏపీయుడబ్ల్యుజె) ఎలక్ట్రానిక్ మీడియా శనివారం మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో ప్రకాశం జిల్లా ఎలక్ట్రాన్ మీడియా, ప్రింట్ మీడియా విలేకరులు అందరూ కలిసి ఒక కమిటీగా ఏర్పరచుకుని ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ విశాలాంధ్ర విలేకరి ఎన్ వి రమణను, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా ఆంధ్రజ్యోతి ప్రకాశం జిల్లా స్టాఫర్ బి వెంకటరావును ఎన్నుకున్నారు. ఎన్నికైన సందర్భంగా మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాక్షర భారత్ కోఆర్డినేటర్లకు న్యాయం చేయండి సీఎం సార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)
గత 15 ఏళ్ల క్రితం నిరక్షరాస్యులను అక్షరాశ్యులు గా మార్చుటకు గాను కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇద్దరు గ్రామ సమన్వయకర్తలను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆంధ్ర రాష్ట్రం రెండు రాష్ట్రాల విడిపోయిన తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిపోవడంతో గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సమన్వయకర్తలు ఉద్యోగాలను కోల్పోవాల్సి వచ్చింది. అనంతరం సీఎం జగన్‌ని పాదయాత్రలో, ఎన్నోసార్లు అమరావతిలో కోఆర్డినేటర్ల బాధలను విన్నవించినను పట్టించుకోకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా, నిమ్మకు నీరెత్తినట్లుగా వారి సమస్యలను గాలికి వదిలేయడం జరిగింది. మరలా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారి బాధలను, పట్టించుకోని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి న్యాయం చేయాలని, వారికి రావలసిన వేతన బకాయిలను చెల్లించాలని,
సాక్షభారత్ కోఆర్డినేటర్ల తరపున కోరారు.

# కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల
## ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అశోక్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 6)
గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం మొదటి సారిగా హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కౌన్సిల్ ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కౌన్సిల్ తీర్మానంలోని అంశాలను పరిశీలించి వాటికీ ఆమోదం తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పై ప్రతి ఒక్కరూ స్పందించి, వెంటనే పరిష్కారం చేయాలని పదవులు అలంకరణ కాదని, ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత అని, ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినపుడే ప్రజల మన్ననలు పొందగలమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలి

(షణ్ముక వెలుగు, ఒంగోలు, జులై 6)
డెంగీ జ్వరాలతో జాగ్రత్తగా ఉండాలని, వచ్చే వర్షాకాలంలో దోమలవలన అనేక రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందు వలన ముందు జాగ్రత్తలు పాటించి, ఈ వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మాధవి లత అన్నారు. ముఖ్యంగా దోమ కాటువల్ల సంభవించు డెంగీ వ్యాధి అత్యంత ప్రమాదకరమైందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే కొన్ని నివారణ పద్ధతులు పాటించినట్లు అయితే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చన్నారు. దోమకాటు ద్వారా ఆకస్మికంగా జ్వరంతో కూడిన కీళ్ళ నొప్పులు, కండరాల నొప్పులు, కంటి లోపలి భాగంలో నొప్పులు ఉంటే డెంగీ కావచ్చన్నారు. ఇది ఆడ ఈడిస్ దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈడిస్ దోమ పైన తెల్లని చారలు ఉంటాయి. దీనిని టైగర్ దోమ అని కూడా అంటారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలోను ఉంటాయి. పగటిపూట ఎక్కువగా కుడతాయి.

అవి ఎక్కువ దూరం (600 మీటర్లలోపు) ఎగరలేవు. డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుంది. కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. ఈ దోమ మంచినీటిలోనే గుడ్లు పెడుతుంది. దేని వలన వస్తుంది డెంగీ వ్యాధి కలుగచేసే వైరస్. 4 రకాలు అని పేర్కొన్నారు. ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ వ్యాధి రావచ్చు. ఎలా మొదలవుతుంది డెంగీ వైరస్ ఇన్ఫెక్ట్ అయిన దోమకాటు తరువాత 3 నుండి 14 రోజులలో డెంగీ రావచ్చు. వ్యాధి లక్షణాలు : ఆకస్మికంగా జ్వరం, విపరీతమైన కండరాలు, కీళ్ళు, కళ్ళ నొప్పులు, వాంతులతో డెంగీ వ్యాధి మొదలవుతుందన్నారు. కొంతమందికి శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ళ నుండి రక్తస్రావం ఉండవచ్చు. డెంగీ వ్యాధి మూడు రకాలుగా బయటపడవచ్చు. డెంగీ జ్వరం, డెంగీ హెమరేజిక్ జ్వరం, డెంగీ షాక్ సిండ్రోమ్, డెంగీ వైరస్లో ఇన్ఫెక్ట్ అయి తరువాత సాధారణంగా 80% మందికి దానంతట అదే తగ్గిపోతుంది. వీరికి దద్దుర్లు వచ్చిన సమయంలో రక్తం ప్లేట్లెట్లు తగ్గినా తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటారు. మిగతా రెండు రకాలలో ఈ ప్లేట్లెట్లు బాగా తగ్గటం వలన వీరికి ఆసుపత్రిలో చికిత్స అవసరం.

నిర్ధారణ పరీక్షలు
డెంగీ జ్వరం నిర్ధారించడానికి మొదటి వారంలో ర్యాపిడికిట్ ప్రిజమ్షావ్ టెస్ట్ పిహెచ్సి మొదలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తారు. రెండవ వారంలో వ్యాధి తీవ్రతను బట్టి దృవీకరణ పరీక్ష ఎమ్ఎసి ఎలీసా రక్త పరీక్ష చేస్తారు. ఈ పరీక్షలో దృవీకరింతితేనే అది డెంగీగా నిర్ధారణ అవుతుంది.

**చికిత్స :** డెంగీ వ్యాధి వచ్చిన వారికి 80% సపోర్టివ్ ట్రీట్మెంట్ తో తగ్గుతుంది. మిగతా 2 రకాలు వచ్చిన వారికి సుపత్రులలో ప్లేట్లెట్లు ఎక్కించివలసి వస్తుంది. గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదం ఎక్కువ. కాబట్టి త్వరితగతిన చికిత్స చేయించుకోవాలి.

**నివారణ చర్యలు ప్రజలు :** చేయవలసినవి ఇంటి లోపల ఆవరణలో ఎక్కడా మూత లేకుండా కొద్దిగా నీళ్ళు కూడా నిలువ ఉండకూడదు. ఉదాహరణకు విరిగిపోయిన పెంకులు, పూల కుండీక క్రింద, కొబ్బరి చిప్పలు మొదలగు ఇంటిలో నీరు నిల్వ ఉంచవలసి వస్తే, తప్పనిసరిగా మూత పెట్టి ఉంచాలి. వారానికి ఒకసారి అన్ని నిల్వ నీరు పారబోసి, పాత్రలన్నీ శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి. నీళ్ళ కుంటల్లో ప్రభుత్వ యంత్రాంగంతో గంబూజియా చేపలు వేయించుకోవాలి.

ఇంటిలో లేదా ఆవరణలో మస్కిటో రిపెల్లంట్ మొక్కలు (ఉదాహరణకు బంతి, పుదీనా మొదలగు పెంచుకోవాలి. ఇల్లు, అవరణ రోజుకి రెండుసార్లు శుభ్రపరచుకోవాలి. డెంగీ అని అనుమానం వచ్చిన వెంటనే పట్టణ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిక్ష చేయించుకోవాలి.

**చేయకూడనివి :** వర్షపు నీరు పరిసరాలలో నిలువ ఉంచడం నిలువ నీరు, ట్యాంకులు మూతలు లేకుండా ఉంచడం. మొక్కల ఉన్న పరిసరాలలో చెత్తా చెదారం చేయడం. డెంగీ నిర్ధారణ అయిన ఇంటిలో మరియు చుట్టు ప్రక్కల 50 ఇళ్ళ లోపల దోమల నివారణ మందుతో పిచికారీ చేయాలి. వారానికి ఒకసారి ఫాగింగ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

# మూగజీవాలను కాపాడుకోవాలి

## ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)
మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ప్రపంచ జనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ర్యాబిస్ కాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కి పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి స్వాగతం పలికారు. అనంతరం ఉచిత టీకాల కార్యక్రమానికి విచ్చేసిన మూగజీవాల ప్రదర్శనను ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా మూగజీవాలకు ర్యాభిస్ టీకా వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి మాట్లాడుతూ మూగజీవాలలో శునకాలలో ఆంత్రాక్స్, టీబి, ర్యాబిస్ వంటి వ్యాధులు వస్తాయని వాటిలో ర్యాబీస్ వ్యాధి చాలా ప్రమాధకమైనదని అన్నారు,ఇది జంతువులు ద్వారా మనుషులకు వ్యాపించి మనుషులు మరణించే ప్రమాదం వుందని తెలిపారు,వారం రోజుల పాటు ఉచిత ర్యాబస్ టీకా అందుబాటులో ఉంటుందని జంతు ప్రేమికులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ జంతువులకు వ్యాధులు సోకకుండా ఇటువంటి టీకాలను జంతు ప్రేమికులు సకాలంలో వేపించాలని కోరారు. యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్.రియాజ్, యూనియన్ బ్యాంక్ రీజియన్ మేనేజర్ రవి కుమార్, డాక్టర్ సురేంద్ర , బండారు మదన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మంత్రి గొట్టిపాటి నివాళి



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 6)
అద్దంకి పట్టణంలోని 18వ వార్డు నంబూరివారిపాలెంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)
రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ నివాసంలో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశం అనంతరం మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కావ్యా కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధుల సమావేశానికి కలెక్టర్ ఆనంద్, జేసీ సెతుమాధవన్ హాజరై వివిధ అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఉమ్మడి నెల్లూరు జిల్లాను సర్వనాశనం చేశారు. ఏ విషయంలోనూ వృద్ధి లేదు. దగదర్తి ఎయిర్ పోర్టు, దుగరాజపట్నం పోర్టును సాధించుకోవాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్ లో 2 వేలు ఎకరాలు ఖాళీ, ముత్తుకూరులో రిలయన్స్ భూములు 2200 ఎకరాలు ఖాళీ, పోర్టు ఎస్ఈజెడ్ లో ఐదు వేల ఎకరాలు ఖాళీ....వీటన్నింటిలో పరిశ్రమలు, పెట్టుబడులు తేవడంపై చర్చించామన్నారు. కృష్ణపట్నం పోర్టు నుంచి తరలిపోయిన కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరిస్తే ఉద్యోగాలు కోల్పోయిన 12 వేల మందికి తిరిగి ఉపాధి లభిస్తుందన్నారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో పార మట్ట ఎత్తకుండానే బిల్లులు చేసుకున్న వైనంపై విచారణ జరపడంపైనా చర్చించామన్నారు. పీఓటీ చట్టం పేరుతో పేదల గొంతు కోసి వైసీపీ పెద్దమనుషులు తక్కువ ధరలకే భూములు కాజేసిన వైనంపై విచారణ జరపడంతో పాటు తిరిగి పేదలకు భూములు చెందేలా చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. జిల్లాలో పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చి రైతు బిడ్డలకు న్యాయం జరగడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

# ఎస్పీతో భేటి అయిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)
ఒంగోలు నగరంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్‌తో ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్యభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున పాల్గొన్నారు.

# చెన్నకేశవునికి శాంతి కళ్యాణం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 6)
మార్కాపురంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవంను శనివారం ఆలయ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తుల భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మానవత సంస్థ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులకు స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)
పొదిలిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరొక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పొదిలి పట్టణానికి శివారు ప్రాంతమైన శ్రీపతి నగర్‌లోని గిరిజనుల పిల్లలకు స్కూల్ సౌకర్యం లేకపోవడాన్ని గమనించిన మానవత సభ్యుడు పులివెలుగుల సుబ్బారావు ఆకుంటిత దీక్షతో ఇక్కడ నివసించే పిల్లలు కాగితాలు ఎరుకోవడం,బిక్షాటన చేయడాన్ని గమనించి మండల విద్యాశాఖధికారి మామిళ్లపల్లి శ్రీనివాసరెడ్డి దృష్టి కి,మానవత కమిటీకి తెలియచేయడం జరిగింది. వెంటనే స్పందించిన ఎంఈఓ ఒంగోలు లోని డిఈవోతో మాట్లాడి ఉపాధ్యాయులను ఏర్పాటు చేయుటకు హామీ ఇవ్వడం జరిగింది. అయితే ఆ ప్రాంతంలో సరైన వసతి లేకపోవడంతో స్కూల్ నిర్మాణానికి కొంత ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చి మానవత కమిటీకి తెలుపుగా మరికొంతమంది దాతలు ముందుకు రావడంతో స్కూల్ భవన నిర్మాణానికి వడి వడిగా అడుగులు పడ్డాయి. అందులో భాగంగా ఈరోజు శ్రీపతి నగర్ లోని గుడి వెనుక ప్రాంతంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మానవత కమిటీ లోని దాతలు త్వరిత గతిన నిర్మాణం పూర్తిచేసి ఇక్కడ పిల్లలందరూ విద్యని అభ్యశించాలని, అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆశించారు. కాలనీవాసులు దాతలకు, ఎంఈఓకు అంకురార్పణ చేసిన సుబ్బారావుకు, మానవత సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మామిల్లపల్లి శ్రీనివాసరెడ్డి, ద్వితీయ ఏంఈఒ పి.నాగలక్ష్మి, మానవత డైరెక్టర్ కాటూరి నారాయణ బాబు, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి,జిల్లా అధ్యక్షుడు కె యల్ల మందారెడ్డి, పొదిలి మండల అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి అశోక్ బండి,యర్రాంరెడ్డి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆవులూరి యల్లమందా, పులివెలుగుల సుబ్బారావు,సీఆర్పీ లు కుమార్, సుబ్బారెడ్డి, కాలని వాసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనాడు పత్రికకు సోమిరెడ్డి పేపర్ బాయ్

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)
నెల్లూరు డైకస్ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాకాణి మాట్లాడుతూ జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విమర్శించిన ప్రతిదానికి జవాబు ఇచ్చామన్నారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనలేక పత్రికలలో వ్యక్తిగతంగా రాస్తున్నారన్నారు. సోమిరెడ్డి ఈనాడు పత్రికకు “పేపర్ బాయ్” అవతారం ఎత్తాడని ఎద్దేవా చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం, అక్రమ లేఔట్లను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో విచ్చలవిడిగా అక్రమ లేఅవుట్లను ప్రోత్సహించారని విమర్శించారు. సోమిరెడ్డి అనుచరుడు పొదలకూరు పోలేరమ్మ మాన్యాన్ని ఆక్రమిస్తే స్థానికులు అడ్డుకొని, ఆక్రమణలు తొలగించారన్నారు. 2019లో బిజెపికి సంబంధించిన వ్యక్తి ఇచ్చిన అర్జీ మీద జిల్లా కలెక్టర్ అక్రమ లేఔట్లపై విచారణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. తెలుగుదేశం పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో సోమిరెడ్డి మంత్రిగా వెలగబెట్టిన సమయంలో 40 అక్రమ లేఔట్లు గుర్తించామని అధికారులు కలెక్టర్‌కి నివేదికలు అందజేశారన్నారు. 25 లేఔట్లకు ల్యాండ్ కన్వర్షన్ కూడా జరగలేదని గుర్తించారు. విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి 6 కోట్ల 52 లక్షల 36వేల 405 రూపాయలు అక్రమ లేఔట్ల యాజమాన్యాల నుంచి వసూలు చేయమని మెమో జారీ చేశారు. అక్రమ లేఔట్ల యాజమాన్యాల నుండి 2 కోట్ల రూపాయలు ముడుపులు దండుకొని, సోమిరెడ్డి పంచాయతీ కార్యదర్శులను బెదిరించి, పెనాల్టీ వసూలు చేయకుండా అడ్డుకున్నాడన్నారు. సోమిరెడ్డి ధన దాహానికి పంచాయతీ కార్యదర్శులు బలి అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. అక్రమ లేఔట్లు వేసి సంపాదించుకున్న యాజమాన్యాలు, దండుకున్న సోమిరెడ్డిని విడిచి ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని ఆనాడు కలెక్టర్‌కి నివేదించామన్నారు. సోమిరెడ్డి హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సోమిరెడ్డి ఈనాడు పేపర్ బాయ్ అవతారం ఎత్తి, మంత్రి ఊరు, మంత్రి ఇలాకా అంటూ రాయిస్తున్నాడన్నారు. సోమిరెడ్డి నీ అల్లీపురం ఇంటి చుట్టూ ఉన్న అక్రమ లేఔట్లకు ఎంత ముడుపులు తీసుకొని మిన్నకుండిపోయావన్నారు. సోమిరెడ్డీ.. దమ్ముంటే, నీ ఇంటి చుట్టూ ఉన్న అక్రమ లేఔట్ల పై విచారణ జరిపించాలన్నారు. ఈనాడు పేపర్ అధినేత చెరుకూరి కిరణ్ (తండ్రి రామోజీరావు)కి బహిరంగ లేఖ రాస్తున్నామన్నారు. పొదలకూరులో డబ్బులు దండుకొని, అనుమతులు ఇచ్చే సంప్రదాయం సోమిరెడ్డిదని విచారించి, రాయగలవా అన్నారు. కృష్ణాపట్నం ఏపీ జెన్కో నుండి నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రతినిత్యం బల్కర్లతో ఫ్లై యాష్ తరలిస్తూ, సోమిరెడ్డి బల్కర్‌కు నెలకు లక్ష రూపాయల చొప్పున సొమ్ము చేసుకుంటున్నాడన్నారు. నుడా అనుమతులున్న లేఔట్ యాజమాన్యాలను బెదిరిస్తూ, అక్రమంగా కోట్లాది రూపాయలు సోమిరెడ్డి వసూలు చేస్తున్నాడన్నారు. “సర్వేపల్లికే నా జీవితం అంకితం” అన్న సోమిరెడ్డి, లేఔట్ యాజమాన్యాలకు “సర్వేపల్లి మొత్తం రాసిస్తా.. నాకు ఎంత ఇస్తారన్న” చందంగా, చందాలు దండుకుంటున్నాడన్నారు. సోమిరెడ్డి సర్వేపల్లిలోని కంపెనీ యాజమాన్యాలను బెదిరించి, ఎన్నికల ఖర్చు అయ్యిందంటూ, సొమ్ములు జమ చేసుకుంటున్న మాట వాస్తవం కాదా అన్నారు. సోమిరెడ్డి పై చంద్రబాబు నిఘా పెడితే నెల రోజుల కాల వ్యవధిలోనే కోట్లాది రూపాయల వసూళ్ల బాగోతం బయటపడుతుందన్నారు. సోమిరెడ్డి సర్వేపల్లిలోని కంపెనీలను, పోర్టు యాజమాన్యాలను ముడుపుల కోసం బెదిరిస్తున్నాడన్నారు. చంద్రబాబు సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడ్ని, సర్వేపల్లిలో సోమిరెడ్డి చేస్తున్న దోపిడీని అడ్డుకోగలడా.., నిరోధించగలడా..! అన్నారు. అధికార పార్టీ శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేసినా సర్వేపల్లిలోని లేఔట్ల యజమాన్యలను ఎక్కడైనా బెదిరించానని నిరూపించగలరా! సోమిరెడ్డి పై నేను చేసిన ఆరోపణలకు సంబంధించి, విచారణ జరిపే ధైర్యం చంద్రబాబుకు ఉందా.. వాస్తవాలు అని తేలితే రాసే దమ్ము ఈనాడు రామోజీరావు తనయుడు కిరణ్ కు ఉందా అన్నారు.

# ఎంపీ మాగుంట పర్యటన ఇలా...



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)
ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను ఆయన కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 7, 8 తేదీలలో ఆయన ఒంగోలులో పర్యటించనున్నారు. 7వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6.00 గంటలకు ఒంగోలులో జరిగే స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 8వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం 11.30 నిమిషాలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6గంటలకు ఒంగోలులో జరిగే స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 7గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# నీళ్ల ట్యాంక్ శుభ్రం చేస్తూ ప్రమాదవశాత్తు జారి క్రింద పడ్డ వ్యక్తి

**అక్కడికక్కడే మృతి**

**పొదిలి ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో సంఘటన**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)
పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులో ఉన్న ఎస్.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్‌లో నీళ్ళ ట్యాంక్ శుభ్రపరచడానికి నలుగురు వ్యక్తులు వచ్చారు. వీరిలో కొమటికుంట్ల వెంకట సుబ్బయ్య (35) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి క్రిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నెలకొంది. అపార్ట్‌మెంట్ వద్ద భార్య, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. పనికోసం వచ్చి పరలోకానికి వెళ్ళాడని బంధువుల ఆర్తనాధాలతో అపార్ట్‌మెంట్ ప్రాంతం మార్మోగింది. మృతుడు పొదిలి మండలం బుచ్చెనపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చిత్తలూరు పిహెచ్‌సీలో ప్రపంచ జోనోసిస్ డే



(షణ్ముఖ వెలుగు, చిత్తూరు, జులై 6)
ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా చేజర్ల మండలం చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెంపుడు జంతువుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ మాట్లాడుతూ పెంపుడు జంతువులు ఉన్న ప్రతి ఒక్కరూ వాటికి టీకా తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, సిహెచ్ ఓ మంజుల, పీహెచ్ఎన్ విమల కుమారి, హెచ్.వి లక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పేద పిల్లలకి హై క్వాలిటీ హెడ్యుకేషన్....

- త్వరలోనే వీఆర్ స్కూల్, కాలేజ్ రెసిడెన్షియల్ ఓపెన్ చేస్తాం
- వచ్చే అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభించేందుకు కృషి చేస్తాం
- మున్సిపల్‌శాఖలో అనేక అవకతవకలు జరిగాయి
- లేఅవుట్‌లలోనే అధికం
ఎవరిని వదిలి పెట్టం
- ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశాం
- నివేదికలు రాగానే లీగల్ యాక్షన్ తీసుకుంటాం
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించిన మంత్రులు ఆనం, నారాయణ, అబ్దుల్ అజీజ్
- అధికారులకు దిశా నిర్దేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)
రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని...ప్రధానంగా లేఅవుట్‌ల విషయంలో చాలా జరిగాయని, ఇప్పటికే త్రిమెన్ కమిటీ వేశామని, నివేదికలు రాగానే, లీగల్ యాక్షన్ తీసుకుంటామని, ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. నెల్లూరు మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మున్సిపల్ శాఖలో జరిగిన అవినీతి, అవకతవకలు, లేఅవుట్ల విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మున్సిపల్ శాఖలో అనేక అవకతవకలు జరిగాయని, ప్రధానంగా లేఅవుట్‌ల విషయంలో చాలా జరిగాయన్నారు. ఒక్క నెల్లూరు జిల్లానే కాదని, అనేక జిల్లాల్లో అర్బన్ అథారిటీస్, మున్సిపాలిటీల్లో అక్రమాలు జరిగాయని, వాటిపైన ఎంక్వైరీ చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు, కడప జిల్లాలకి త్రిమెన్ కమిటీ వేశారన్నారు. ఆ నివేదికలు వచ్చిన తరువాత ఎలాంటి లీగల్ యాక్షన్ తీసుకోవాలో తీసుకొని ముందుకెళుతామని స్పష్టం చేశారు. మున్సిపల్ శాఖలో అవకతవకలు పాల్పడిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని నారాయణ హెచ్చరించారు.

పేద పిల్లలందరికి హై క్వాలిటీ హెడ్యుకేషన్ ఇస్తా...

వీఆర్ లా కాలేజీ మిద్దెపైన సుమారు 300 మంది విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ క్యాంప్ పెట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో నారాయణ విద్యా సంస్థల నుంచి స్టాఫ్‌ని పెట్టి వారికి నెలకి రూ. 6 లక్షలు జీతాలు కూడా ఇచ్చామని చెప్పారు. విద్యార్థులందరికి ఐఐటీ, నీట్ లో కోచింగ్ కూడా ఇప్పించామని తెలిపారు. సుమారు 150 మంది పిల్లలు ఐఐటీ, ఎన్ఐటీ, త్రిబుల్ ఐటీ, బిట్స్ పిలానీ, గవర్నమెంట్ కాలేజీల్లో మెడికల్‌లో చేరడం చాలా సంతోషమన్నారు. అప్పుడు అబ్దుల్ అజీజ్ నెల్లూరు నగరంలో ఊరేగింపు కూడా చేశారన్నారు. అలాంటి రెసిడెన్షియల్ ని వైసీపీ ప్రభుత్వం తీసేయడం దారుణమన్నారు. దానిని మళ్లీ టేకప్ చేస్తానని ఎలక్షన్ చెప్పానని, సుదీర్ఘంగా ఆలోచిస్తున్నానని...కాలేజే కాదని...స్కూల్ నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఓ మోడల్ స్కూల్‌గా చేస్తామని చెప్పారు. స్లమ్ ఏరియాల్లో నివసించే పేదలు, నిరుపేదలందరికి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎలాంటి విద్యను అందిస్తున్నారో, అంతకుమించి నిరుపేద పిల్లలందరికి హై క్వాలిటీ హెడ్యుకేషన్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే దీనిపై నేను, మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు చర్చించామన్నారు. ఈ అకడమిక్ ఇయర్ కాదని, వచ్చే ఏడాది నుంచి ప్రారంభించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం దేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులపై చర్చించడం జరిగిందన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలో తాగునీటి సమస్యపై పురపాలకశాఖ మంత్రితో చర్చించామని చెప్పారు. అదేవిధంగా అర్థాంతరంగా మున్సిపాలిటీలో ఆగిపోయిన భవనాల స్థితిగతులపై మాట్లాడామన్నారు. మరో వారం రోజుల్లోపు సమగ్రంగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని పురపాలకశాఖ మంత్రి ఆదేశించారని ఆనం చెప్పారు. మున్సిపాలిటీకి ఏ విధంగా ఆదాయం వస్తుందనే అంశంపై చర్చించామన్నారు. రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారుల అనుమతి పొందిన లేఅవుట్స్ ఎన్ని ఉన్నాయని, వాటిలో వచ్చే రెవెన్యూ ఏమైందని చర్చించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ బస్టాండ్‌లో ఉన్న పాత భవనాన్ని తొలగించి, కొత్త బస్టాండ్‌ను నిర్మించడం జరిగిందని, ఎవరు ఆదేశాలు మంజూరు చేశారు. దానికి ఎలా నిధులు సమకూరాయని, అందుకు సంబంధించిన వివరాలను మంత్రి అడిగారని చెప్పారు. ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పై అడిగితే అధికారులు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని ఆనం తెలిపారు. మరోసారి క్షుణ్ణంగా మున్సిపల్ శాఖ అధికారులు, నాయకులతో మాట్లాడి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. నెల్లూరుపాలెం నుంచి ఆత్మకూరుకు వచ్చే నాలుగు లైన్ల రహదారి స్థితిగతులపై చర్చించామన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో నుడా నుంచి కొంతమేర నిధులు ఇస్తామని, ఆ మేరకు ఎక్కడ తక్షణ అవసరం ఉందో ఆ నిధులు ఖర్చు చేయాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆదేశించారని ఆనం చెప్పారు. అలాగే సోమశిల ప్రాజెక్ట్ అప్రాన్ కొట్టుకుపోతే గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అతిత్వరలో ఇరిగేషన్ శాఖ మంత్రి, అధికారులతో చర్చించి సోమశిల ప్రాజెక్ట్ భద్రతపై మాట్లాడుతామని ఆనం చెప్పారు. గడిచిన ఐదేళ్లుగా ఒక్కపైసా కూడా ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేయకపోవడం బాధాకరమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. జిల్లా వరప్రసాధిని అయిన సోమశిల ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయడం మంచిపద్ధతి కాదన్నారు. జిల్లా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.



# వ్యాధులపై అవగాహన కలిగించాలి

## నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి
## కమీషనర్ జస్వంత్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)
ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమీషనర్ జస్వంత్ కుమార్ ఛాంబర్ నందు ఇంజనీరింగ్, శానిటేషన్ సెక్షన్ శాఖాధిపతులు, అవుట్ డోర్ సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వర్షాకాలము దృష్ట్యా ప్రబలే సీజనల్ వ్యాధులు అయిన డయేరియా, మలేరియా, డెంగీ జ్వరం, ఇతర వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నగర ప్రజలకు అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. కాలువలలో డీసిల్టేషన్, 120 మైక్రోన్ల లోపల ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ మాత్రమే వాడాలని, నగర ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మొదలగు విషయముల గురించి అధికారులకు సూచనలు ఇచ్చి, ప్రజల నుండి నీటి సరఫరా, పరిశుభ్రత గురించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ప్రజారోగ్య దృష్ట్యా నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాంక్రామిక వ్యాధులకై నివారణోపాయములో భాగంగా ప్రతి దినం తాగునీటి నమూనాలను సేకరించి విశ్లేషణకు ప్రయోగశాలకు పంపించి జీవసంబంధమైన, రసాయిన సంబంధిత విశ్లేషణ రిపోర్టులను సేకరించిన తదుపరి తాగునీటి వనరులలో క్రిమిరహిత చర్యలను తీసుకొని వినియోగదారు పాయింట్ వద్ద 0.2 పీపీఎం వద్ద క్రిమిరహిత చర్యలు తీసుకొనుట జరుగుచున్నది. ఈ.ఎల్.ఎస్.ఆర్, జి.ఎల్.ఎస్.ఆర్, సంపులు, రిజర్వాయర్లు, నీటి సరఫరా యూనిట్లను నెలలో రెండు పర్యాయములు రసాయనములతో శుభ్రం చేయుట జరుగుతుంది. ప్రతి మంగళవారం, శుక్రవారంలలో డ్రైడే కార్యక్రమం నిర్వహించుట, సచివాలయ సిబ్బంది ద్వారా ఐఈఎస్ కార్యకలాపాలు మైక్ ద్వారా ప్రచారం, ఫంప్లెట్ పంపిణీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించుచున్నాం. డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసరు, ప్రకాశం జిల్లా వారి సహకారంతో సాంక్రామిక వ్యాధులను సర్వే ద్వారా గుర్తించి రక్తపు నమూనాలను సేకరించి ల్యాబరేటిరి పరీక్ష ద్వారా విశ్లేషణ రిపోర్టులని సేకరించి తదుపరి చర్యలను తీసుకోవడం జరుగుచున్నది. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో గల వాణిజ్య వ్యాపార సంస్థల వారికి 120 మైక్రోన్ల లోపల నాణ్యత గల క్యారీ బ్యాగ్స్‌లను నిషేదించబడినందున, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ విక్రయించు, నిల్వ ఉంచు తయారుచేయు షాపు యజమానులకు అపరాధ రుసుమును విధించబడునని తెలిపారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు దృష్ట్యా నగర ప్రజలు కూడా నగరపాలక సంస్థ సిబ్బందితో సహకరించి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమీషనర్ తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు సరికాదు

**బాలయ్య ఇంటి గోడను టీడీపీ నేతలు కక్షపూరితంగా కూల్చి వేయడం అన్యాయం**

**వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)
నెల్లూరు జిల్లా కొండాపురం మండలం ఆది మూర్తి పురం గ్రామం లో వైసీపీ నాయకులు తుమ్మల బాలయ్య ఇంటి పై టిడిపి నేతలు కక్షపూరితంగా దాడి చేసి ఇంటి ప్రహరీ గోడను కూల్చివేసిన ఘటనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా బాధితుడు బాలయ్యను పరామర్శించి.. వారి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మేకపాటి రాజ గోపాల్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులతో కలిసి కొండాపురం మండలం ఆది మూర్తి పురం గ్రామానికి వెళ్లి బాధితుడు బాలయ్యను పరామర్శించారు. గోడ కూల్చివేసిన ప్రదేశాన్ని పరిశీలించి.. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బాధితుడు కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిమూర్తిపురంలో బాలయ్య ఇంటి గోడను తెలుగుదేశం పార్టీ నేతలు కక్షపూరితంగా కూల్చి వేయడం అన్యాయమని ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు సరికాదన్నారు. ఈ ఘటనపై వైయస్ జగన్మోహన్‌రెడ్డి స్పందించి బాధితుడు బాలయ్య కుటుంబానికి అండగా నిలవాలని సూచించారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పంపిన లక్ష రూపాయల చెక్కును బాలయ్య కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అనేకచోట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇళ్లపై దాడులు చేయడం వారిపై అక్రమ కేసులు పెట్టడం లాంటి ఘటనలు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు.. అధికారం ఉంది కదా అని ఇష్టారాజ్యంగా దౌర్జన్యాలు చేయడం ,దాడులు చేయడం, ఆస్తి నష్టం కలిగించడం లాంటి చర్యలకు దిగడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి





**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 6)**

శ్రీ పృదుల గిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం పృదులగిరిపై వేంచేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శనం చేసుకునేందుకు విచ్చేసిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మంత్రివర్యులను ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు సారధ్యంలో అర్చకులు మంత్రి ఆలయ



మర్యాదలతో ఆశీర్వచనం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి ఆలయం పరిసరాలను పరిశీలించి అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాల గురించి స్థానిక నాయకులను దేవాదాయ శాఖ అధికారులను పంచాయతీరాజ్ ప్రత్యేక డిఈ చిలుకూరు శ్రీధర్ రెడ్డి లతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ కొండకు వచ్చి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకున్నారని ఈ నియోజకవర్గంలో నన్ను కనీ విని ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీతో భారీ విజయంకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులు పొందగలిగాను అన్నారు. ఈ నియోజకవర్గ నాయకులకు ప్రజలకు అభినందనలు తెలిపారు. దామచర్ల కుటుంబం పై ఉన్న అభిమానంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నాపై ఉన్న నమ్మకంతో ఇప్పటికి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి మూడుసార్లు విజయం సాధించిన సందర్భంగా రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇచ్చి నాకు రాజకీయ ప్రస్థానంలో సముచిత స్థానం కల్పించిన చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలిపారు. నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరిని గుర్తించి పార్టీలో మంచి స్థానం కల్పిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూచా తప్పక అమలు



చేసి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తారన్నారు. మద్రిపూడి నుండి నరసింహ స్వామి మెట్ల వరకు అక్కడనుండి పొదిలి మండలం జావులాపురం వరకు 850 కోట్ల రూపాయలతో మంజూరై నిర్మాణంలో ఉన్న రహదారికి మధ్యలో 1.8 కిలోమీటర్ల మేర ఫారెస్ట్ అధికారుల అనుమతి ఇప్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి త్వరలో పరిమిషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగు రైతు కార్య కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మండల పార్టీ కన్వీనర్ చేరెడ్డి నరసారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు తుళ్లూరి వెంకట నరసింహారావు, జిల్లా తెలుగు రైతు అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, కొండేపి మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, మాజీ మండల పార్టీ కన్వీనర్ యర్రం రెడ్డి వెంకట రెడ్డి, సారెడ్డి యోగిరెడ్డి, భాస్కర్ చౌదరి, చెన్నుబోయిన బాల నరసింహం యాదవ్, రేగుల శ్రీనివాసులు, కే వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, కిలారి ఆంజనేయులు, శ్రీను, ముత్తుముల వెంకటేశ్వర్లు, సామి రాజా, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు నరసింహ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## వెంకటగిరి విజ్ఞాన కేంద్రంలో తోటల ఫలసాయం వేలం




**(షణ్ముఖ వెలుగు, వేంకటగిరి ఇన్‌ఛార్జి, జులై 6)**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 9వ తేదీన తోటల ఫలసాయం వేలం నిర్వహించనున్నట్లు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గోవిందరాజులు శుక్రవారం పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో నిమ్మ, చీనీ, సపోటా తోటల ఫలాలపై వేలం నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 లోపు పండ్ల తోటను పరిశీలించుకోవచ్చన్నారు.

## నీటి ఇబ్బందుల పై కందుల దృష్టి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 6)**



పొదిలి నగర పంచాయతీలో నీటి ఇబ్బందుల మీద మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టి సారించారు. స్థానిక 12వ వార్డులో పైపు లైన్ పాడైపోయి నీళ్లకు ఇబ్బందిగా ఉంది. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కందుల నారాయణరెడ్డి ఆదేశించారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ అధికారుల సహకారంతో పైపు లైన్ మరమ్మతులు చేపట్టారు. దగ్గరుండి మరమ్మతులు చేయించిన 12వ వార్డు ఇంచార్జి షేక్ మౌలాలి, మైనారిటీ నాయకులు షేక్ షాహిద్, యువ నాయకులు ముల్లా రబ్బానీ, గిద్దలూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధికి సహకరించండి

### ప్రజా సమస్యలు పరిష్కరించండి జిల్లా నూతన కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసిన సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 6)**

ప్రకాశం జిల్లాకి నూతన కలెక్టర్‌గా బాధ్యతలు తమీమ్ అన్సారియాను శనివారం జిల్లా కేంద్రమైన ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఆమె చాంబర్లో సింగరాయకొండ మేజర్ పంచాయతీ సర్పంచ్ తాటిపర్తి వనజ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా సర్పంచ్ తాటిపర్తి వనజ మాట్లాడుతూ సింగరాయకొండ గ్రామ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు వెచ్చించి గ్రామపంచాయతీ ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పంచాయతీని అన్ని విధాలుగా ఆదుకొని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని సర్పంచ్ తాటిపర్తి వనజ ప్రకాశం జిల్లా కలెక్టర్‌ను కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సింగరాయకొండ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆదుకొని గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులు విషయములో మంజూరు చేయించి పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని కలెక్టర్ చెప్పినట్లు సర్పంచ్ తాటిపర్తి వనజ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ సింగరాయకొండ గ్రామ మేజర్ పంచాయతీ సర్పంచ్ తాటిపర్తి వనజ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రకాశం జిల్లా కలెక్టర్ ను శనివారం కలిసి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందుకు సానుకూలంగా కలెక్టర్ స్పందించడం ఎంతో శుభసూచకమని సర్పంచ్ తాటిపర్తి వనజ తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

### స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుజ్జమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 6)**





తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు వెంకటేశ్వర గిరిజన కాలనీ నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బుజ్జమ్మ పూరి గుడిసె దగ్ధం సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పి యుగంధర్‌రెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ నాగరాజు, టిడిపి నాయకులు ఎస్ ప్రతాపరెడ్డి, సురేష్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వి భాస్కర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఆర్ కవిత, బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి, మూడు వేల రూపాయలు నగదును, నిత్యవసర వస్తువులను, వితరణ చేశారు. స్థానిక శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా పక్కా గృహ నిర్మాణాన్ని, ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందజేయాలని మండల తాహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పందించి న,విఆర్వో ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టి నివేదికను సంబంధిత తహసిల్దార్‌కు అందజేయడంతో తక్షణమే స్పందించిన తహసిల్దార్ ఉదయభారతి,గిరిజన కాలనీ సందర్శించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు, ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది విఆర్‌ఏ శివయ్య స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

## "స్వచ్ఛ ఫ్రూట్ మార్కెట్" నిర్వహణకు వ్యాపారులంతా సహకరించండి

### ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)**

స్వచ్ఛ నెల్లూరు సాకారంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతను వ్యాపారులంతా బాధ్యతగా భావించి "క్లీన్ ఫ్రూట్ మార్కెట్" నిర్వహణకు సహకరించాలని నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., ఆదేశాల మేరకు స్థానిక చాకలి వీధిలో నెల్లూరు ఫ్రూట్స్ మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశాన్ని డాక్టర్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రూట్స్ వ్యాపారులతో డాక్టర్ మాట్లాడుతూ వ్యాపారులందరి సహకారంతో మోడల్ ఫ్రూట్ మార్కెట్ నిర్వహణ సాధ్యమని తెలిపారు. వినియోగదారులను ఆకట్టుకునేలా మార్కెట్ ప్రాంగణంలోని అన్ని దుకాణాల్లో ప్రమాణాలను పాటించేందుకు నూతనంగా చేపడుతున్న ప్రణాళికలో వ్యాపారులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి ఒక్క దుకాణం వద్ద డస్ట్ బిన్ తప్పనిసరిగా ఉంచి, వాటిని ఉపయోగించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. మార్కెట్ లోని వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని, ఫ్రూట్స్ వ్యర్థాలు, చెడిపోయిన పండ్లను రోడ్లపై పారవేస్తే పందులు, పశువులకు ఆయా ప్రాంతాలు ఆవాసంగా మారే ప్రమాదముందని వివరించారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికుల దైనందిన విధులకు తోడుగా, ఫ్రూట్స్ అసోసియేషన్ సభ్యులనుంచి ఎంపిక చేసిన కొంతమంది వ్యక్తులు స్వచ్ఛందంగా ఫ్రూట్ మార్కెట్ లోని దుకాణాల పరిసరాలు, ప్రాంగణాలను ప్రతిరోజూ శుభ్రం చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామం అని డాక్టర్ సంతోషం వ్యక్తం చేసారు. షిఫ్టుల వారీగా 24 గంటల పాటు పరిసరాల పరిశుభ్రతను అసోసియేషన్ నిర్దేశించిన వ్యక్తులు చేపట్టనున్నారని, అన్ని ప్రాంతాల్లో ఇదే విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ వెంకట రమణ తెలిపారు.

## అల్లినగరం ఉన్నత పాఠశాలలో ఘనంగా జగజ్జీవన్ రామ్ వర్ధంతి





**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 6)**

అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన జగజీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు కేంద్ర మంత్రి ఉప ప్రధానిగా, 50 సంవత్సరాలు ఎంపీగా 30 సంవత్సరాల కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగన్ జీవన్ రామ్ అని తెలిపారు. అంతేగాక పలు సామాజిక ఉద్యమాలు స్వాతంత్ర పోరాటం ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జనం కోసమే జీవించిన గొప్ప మహానుభావుడు అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌వీ నారాయణ, కోటేశ్వరరావు, సుజాత ప్రకాశరావు, చంద్రమోహన్, గురువయ్య, బాలాజీ, రసూల్ బి, విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మూగజీవాలను ఆదరించాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)

మూగజీవాలను ఆదరించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరరావు అన్నారు .శనివారం నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్డు లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జూ నో సిస్ డే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల గురించి చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంచాలన్నారు.కుక్కలు కరిచినప్పుడు వైద్యుని సంప్రదించి దానికి సంబంధించిన ఇంజక్షన్ తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వంతోపాటు మూగజీవుల అభిమానులు ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కుక్కలకు ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ వేస్తుందని ఆయన అన్నారు. పశుపక్షాదులపై హింసను నివారించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో చట్టాలు చేయడం జరిగిందని వాటి అమలు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకరించాలన్నారు .కుక్కల పరిరక్షణకు కల్లూరు పల్లి లోఒక ఆశ్రమాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రకృతి సమతుల్యం కాపాడేటందుకు పశుపక్షాదులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. జంతు సంరక్షణకు సంబంధించిన జంతు సంరక్షణ సంబంధించిన బ్రోచర్ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కుక్కలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్ వలి, డాక్టర్ సోమయ్య, డాక్టర్ భాస్కర్, ఉమాదేవి, డాక్టర్ కృష్ణమూర్తి, చైతన్య, కిషోర్, మాల కొండయ్య, జయప్రకాష్, రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సమస్యలపై అండగా ఉండాలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 6)



కావలి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్‌కు సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్ల గుంట మధుబాబు నాయుడు, కావలి నియోజక వర్గం జనసేన నాయకులు సిద్ధూ రమేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కావలి పట్టణంలో అత్యధికంగా ఆర్య వైశ్యుల సమస్యల పట్ల అండగా ఉండాలని రమేష్‌కి తెలిపారు. మాకు ఆప్తుడు శ్రేయోభిలాషి రమేష్ కు అధ్యక్ష బాధ్యత రావడం సంతోషం అని తెలిపారు. రమేష్ కు మంచి సమర్థత కలిగిన వారు కనుక ఈ పదవిని బాధ్యత తో పని చేస్తారని కొనియాడారు. రమేష్‌ను శాలువాతో సత్కరించారు. మేము మీ సంఘంకు అండగా ఉంటామని తెలిపారు.

# వైఎస్సార్ జయంతిని విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 6)

ఈ నెల 8న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను శుభ్రపరచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడంతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు సూచించారు. యర్రగొండపాలెం పట్టణం, అన్ని మండలాలలో 8వ తేదీ ఉదయం 9.30 గంటలకు వైఎస్సార్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్ జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 6)



మాచర్ల పట్టణంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల ప్రకారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఉపప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయశాఖ మంత్రిగా రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా, 50 సంవత్సరాల పాటు భారతదేశం అభివృద్ధి కోసం కష్టపడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మాచర్ల నియోజకవర్గ సెల్ అధ్యక్షుడు మామిడి రవి అన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు పరిమళ రాజరావు, మాచర్ల మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కొమ్ము లూకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాంబశివరావు అభినందన సభ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని స్థానిక సివియన్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఇన్కంటాక్స్ ఆఫీసర్‌గా పని చేసి పదవీవిరమణ చేస్తున్న మెదబలిమి సాంబశివరావు అభినందనసభ ఘనంగా జరిగింది. ఈ సభకు సంస్థ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వృత్తి బాధ్యతలను సక్రమంగా అమలు చేస్తూ , కళాకారుడిగా రాణిస్తూ మాసంస్థకు అండదండగా ఉంటూ ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు పర్యవేక్షణలో ముందుగా ఆయనను ఘనంగా సత్కరించారు. తర్వాత పలువురు వక్తలు మాట్లాడారు. ముందుగా డాక్టర్ పరాంకుశం కేశవా చార్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా ఏమాత్రం గర్వం లేకుండా ఒక వైపు సమాజ సేవ చేస్తూ కళాకారుడిగా జీవించడం గొప్ప అనుభూతి అని, ఇలాంటి వాళ్ళు చాలా అరుదుగా మాత్రమే ఉంటారని ఆయనను అభినందించారు. అనంతరం కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ వృత్తి రీత్యా ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూనే, ప్రవృత్తి రీత్యా కళారంగంలో పలు పాత్రలలో నటిస్తూ రాణిస్తున్న సాంబశివరావు సేవలు మరువలేనివని , ఆయన కళామతల్లి ముద్దుబిడ్డయని పేర్కొన్నారు.మరొక అతిథిగా హాజరైన శ్రీ కృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు ప్రసంగిస్తూ ధుర్యోధనుడుగా, శ్రీ రామునిగా శ్రీకృష్ణుడుగా, భీమునిగా, బిల్వ మంగళుడుగా పలు రకాల పాత్రలలో అద్భుతంగా నటించి మెప్పించడం చాలా గొప్పగా ఉంది అని ప్రశంసించారు.ఇంకా ఈకార్యక్రమంలో డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

# పాదయాత్ర చేస్తున్న టీడీపీ నేతలకు ఎమ్మెల్యే కందుల అభినందనలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 6)

ఎన్డీఏ కూటమి మార్కాపురం ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా మండలంలోని కొలభీమునిపాడు నుంచి తిరుమలకు బోయలపల్లె పోలిరెడ్డి పాదయాత్ర చేపట్టారు. శనివారం పాదయాత్రను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 6)

పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందులో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని నారాయణ పాఠశాల నిర్వాహకులు శనివారం పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి విద్యార్థులు సేవ్ ది నేచర్, సేవ్ ది ఫ్యూచర్ అనే నినాదంతో ర్యాలీగా బయల్దేరి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకుని మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి శివప్రసాద్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ జి జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నారాయణ సంస్థలు నిర్వహించే కార్యక్రమాల్లో నర్చర్ దీ నేచర్ అనే కార్యక్రమంతో సాఫ్ట్ స్కిల్స్ వారి ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఈ అవగాహన ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఇంటికి ఒక చెట్టు నాటి కనుమరుగవుతున్న పర్యావరణం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ.వో.దాచేపల్లి మురళి, ఏ.జీ.ఎం.చిన్న గురవయ్య, క్లస్టర్ ప్రిన్సిపల్ రియాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పామూరులో బాబు జగజీవన్ రామ్ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 6)

భారత మాజీ ఉప ప్రధాని కీ.శే బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్.టి.సి బస్ స్టాండ్ వద్దగల వారి విగ్రహానికి! పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పూవ్వడి వెంకటేశ్వర్లు, మండల యస్‌సి సెల్ అధ్యక్షుడు డోల శేషు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, శ్రేణులు హాజరయ్యారు.



# నవోదయ పాఠశాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 6)



తర్లుపాడు మండలం మీర్జా పేట పంచాయతీలోని కారుమానుపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 2023 - 2024 విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదివిన కళ్లం.భవాని శంకర్ రెడ్డి వీరిరువురు కలుజువ్వలపాడులోని నవోదయ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని ప్రసాద్ ఒక ప్రకటనలో పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ కారుమనుపల్లి పాఠశాల నుంచి 2022 - 2023 విద్యా సంవత్సరం లో దార్ల ప్రణయ్ నవోదయ పాఠశాల ప్రవేశం పొందారని తెలిపారు. గడిచిన రెండు విద్యాసంవత్సరాలుగా కారుమానుపల్లి పాఠశాల విద్యార్థులు నవోదయ పాఠశాలకు 6వ తరగతి ప్రవేశానికి ఎంపిక అవుతున్నారని పేర్కొన్నారు. ఇంకా రాబోయే విద్యా సంవత్సరంలో ఎక్కువమంది విద్యార్థులకు నవోదయ పాఠశాలలో ఎంపిక అయ్యేందుకు మిగుల కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ఎంపిక కాబడిన కళ్ళం భవాని శంకర్ రెడ్డినీ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బత్తినీ ప్రసాద్, దూదేకుల నబి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కళ్ళం పుల్లారెడ్డి అభినందించారు.

# ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## జెండా పండుగ జరుపుకోవాలి

## జిల్లా జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ




(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 6)

ఆదివారం ప్రతి మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ జెండా పండుగను జరుపుకోవాలని జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం దుగ్గిరెడ్డిపాలెం వల్లయపాలెం రేగలగడ్డ గుండ్లసముద్రం కెల్లంపల్లి జి అగ్రహారం పన్నూరు గ్రామల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేయడం జరిగింది,ఆయా మాదిగ పల్లేలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ జులై 7వ తేదీని మాదిగ ఆత్మగౌర దినంగా పాటిద్దాం ప్రతి గ్రామంలో ఆత్మగౌరవ జెండా ఎగురవేద్దామన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు కనుక జెండా ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం ఎంఈఎఫ్ ఇంచార్జ్ బేతపూడి కిషోర్ మాదిగ , మద్రిపూడి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోయిడి బసవయ్య మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కిన్నెర కిషోర్ మాదిగ, మండల విహెచ్పిఎస్ అధ్యక్షులు కిన్నెర ఇజ్రాయోల్ మాదిగ, మండల ఎంఎల్ఎఫ్ అధ్యక్షులు బుదాల దాసు మాదిగ, ఆయా గ్రామాల నూతన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల పై పౌర సరఫరాల మంత్రి ఆరా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 6)

బహిరంగ మార్కెట్లో వివిధ అవసర వస్తువుల ధరల పెరుగుదలను పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ గమనించారు. జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెరుగుతున్న ధరల పట్ల తీవ్రమైన విచారం వ్యక్తపరిచారు. దానికి అనుగుణంగా జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయభాస్కర్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్లతోనూ, దాల్మిల్లర్లు, బియ్యము కందిపప్పు చక్కెర టోకు వ్యాపారస్తులతోనూ సమావేశం నిర్వహించారు. వ్యాపారస్తులు అందరూ కూడా ప్రజల పట్ల బాధ్యత కలిగి ఉండాలని మంత్రి సూచనల మేరకు స్వచ్ఛందంగా కొంత ధరలు తగ్గించాలని నిర్దేశించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అన్ని లైసెన్సులు, సక్రమంగా మెయింటైన్ చేయాలని సూచించారు. ఆహార భద్రతాధికారి ప్రభాకర్, తూనికలు, కొలతల అధికారి అనిల్, పౌర సరఫరాల కార్పొరేషన్ అధికారి గంగాధర్ తమ తమ శాఖలకు సంబంధించిన ఏమి జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. పైన చెప్పిన అన్ని సూచనలు పాటించాలని లైసెన్సులు కలిగి ఉండాలని సహాయ పౌర సరఫరాల అధికారి పుల్లయ్య తెలియజేశారు.